# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 47 పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 13- ఫిబ్రవరి- 2025


## చెరువుల ఆక్రమణలపై 'హైడ్రా' ఉక్కుపాదం..




- ఆక్రమణలను తొలగించిన అధికారులు
- చెరువులో మట్టిని నింపుతున్నారని హైడ్రా అధికారులకు ఇటీవల ఫిర్యాదు
- కబ్జాకు గురికాకుండా ఉండేందుకు చర్యలు చేపడతారా? లేక కూల్చివేతలతోనే సరిపెడతారా?

హైదరాబాద్: చెరువుల ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. కొంపల్లి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ సరిహద్దుల్లోని తుమ్మారు చెరువులో ఎఫ్‌టీఎల్,

## రేవంత్.. 12 రోజులు దాటినా జీతాలెక్కడ?: హరీష్‌రావు

'రాష్ట్రవ్యాప్తంగా 16వేలకు పైగా ఉన్న హోంగార్డులకు 12 రోజులు గడుస్తున్నా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు.

ఈఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి

హోంగార్డులకు జీతాలు చెల్లించకపోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం




హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ తీరుపై మాజీ మంత్రి హరీష్ రావు( సీరియస్ కామెంట్స్ చేశారు. హోంగార్డులకు జీతాలు చెల్లించకపోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చే పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు.. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా వ్యతిరేక పాలన అంటూ ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణలో హోంగార్డుల జీతాల విషయమై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ క్రమంలో హరీష్.. 'రాష్ట్రవ్యాప్తంగా 16వేలకు పైగా ఉన్న హోంగార్డులకు 12 రోజులు గడుస్తున్నా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు. చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హోంగార్డులు.. చేతిలో చిల్లిగవ్వలేక అనేక ఇబ్బందులు

## తెలంగాణలో మరోసారి కులగణన సర్వే



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ కులగణన సర్వే నిర్వహించింది. అయితే తొలిసారి నిర్వహించిన సర్వేలో పలు కారణాల వల్ల 3.1 శాతం మంది పాల్గొనలేదు. ఇప్పుడు వారి కోసం మరోసారి కులగణన సర్వే చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. మరోసారి కులగణన చేపడితే తాము పాల్గొంటామంటూ పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపారు. ఆ విజ్ఞప్తులపై భట్టి విక్రమార్క మీడియా సమావేశంలో మాట్లాడారు. 'తెలంగాణ మరోసారి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఉంటుంది. తొలిసారి చేపట్టిన కులగణన సర్వేలో ఎవరైతే పాల్గొనలేదో వారికి మరోసారి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి ఈ నెల 16 నుంచి 18 మధ్య మరోసారి కులగణన సర్వే నిర్వహిస్తున్నాం.

## భారీ అగ్నిప్రమాదం.. పెద్ద ఎత్తున ఆస్తి నష్టం




ప్రమాదంలో ఎగ్జిబిషన్ పూర్తిగా దగ్ధమైంది.

ఈ ప్రమాదంలో ప్రాణ, ఆస్తి నష్టం ఏమైనా జరిగిందా? అంటూ వివరాలు అడిగి ఆమె తెలుసుకున్నారు.

బాధ్యతగా వ్యవహరించేలా చూడాలని పోలీసు ఉన్నతాధికారులను హోం మంత్రి అనిత ఆదేశించారు.

## తిరుపతిలో తొక్కిసలాటపై సీబీఐ విచారణ..



అమరావతి, ఫిబ్రవరి12: వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారి టికెట్ల జారీకి ముందు జరిగిన తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణకు ఆదేశించాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బుధవారం కొట్టివేసింది. ఈ సంఘటనపై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం జ్యుడీషియల్ విచారణకు ఆదేశించిందని కోర్టుకు ప్రభుత్వ న్యాయవాది తెలియజేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంతో.. వేరే విచారణ అవసరం లేదని హైకోర్టు బుధవారం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సీబీఐ విచారణ జరపాలంటూ దాఖలైన పిల్‌ను కొట్టివేసింది. ఇక ఇదే అంశంపై ఈ రోజు మరో పిల్ దాఖలు చేసింది. దీనిని సైతం హైకోర్టు కొట్టివేసింది.

## చంద్రబాబుపై ఆ కేసు ఎందుకు పెట్టకూడదు



అమరావతి, ఫిబ్రవరి 12: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మరోసారి మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అధికారంలో వచ్చిన తర్వాత ఆయన అమలు చేయడం లేదని విమర్శించారు. చంద్రబాబు మోసం చేసి అధికారంలోకి వచ్చారు.. మరి ఈ వ్యక్తి చీటర్ కాదా? అని ఆయన ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసిన వ్యక్తిపై 420 కేసు ఎందుకు పెట్టకూడదంటూ అసహనం వ్యక్తం చేశారు. బుధవారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులతో మాజీ సీఎం వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. మొన్నటి స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందన్నారు. టీడీపీకి సభ్యులు లేక పోయినా దాడులు చేసి భయపెట్టారని..

## ఫ్రాన్స్ లో మోదీ పర్యటన



- మెజార్గ్విస్ వద్ద భారత అమరవీరులకు నివాళి
- మార్సేలో భారత కాన్సులేట్ కు ప్రారంభోత్సవం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటన కొనసాగుతోంది. మొదటి ప్రపంచ యుద్ధంలో

## ప్రపంచాన్ని ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) శాసిస్తోంది

గుంటూరు, ఫిబ్రవరి 12: ప్రపంచాన్ని ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) శాసిస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రాబోయే రోజుల్లో డేటానే సంపద అవుతుందని ఆయన పేర్కొన్నారు. హెల్త్‌లో డేటా కింగ్‌గా కిమ్స్ చైర్మన్ బి. భాస్కర్ రావు తయారవుతారని ఆయన స్పష్టం చేశారు. బుధవారం గుంటూరులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 2000 ఏడాదిలో కిమ్స్ తొలి ఆసుపత్రిని తాను ప్రారంభించానని ఆయన గుర్తు చేసుకున్నారు. 25 ఏళ్లలో 5 వేల బెడ్స్‌తో ఐదు రాష్ట్రాలకు కిమ్స్ విస్తరించిందని చెప్పారు. క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. సంస్థ బాగుండాలంటే.. అందులో పని చేసే వాళ్ళు భాగస్వాములు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. 1995లో తాను ఐటీ గురించి చెప్పానన్నారు. ఇప్పుడు ఏఐ గురించి చెబుతున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతీయులు అద్భుతాలు సృష్టించనున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. జెనిటికల్ పరీక్షలు ద్వారా ఎటువంటి రోగాలు రాబోతున్నాయో కూడా భవిష్యత్తులో తెలియనుందన్నారు. అయితే హెల్త్ కాస్ట్ తగ్గాలని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్ భవలో భాగస్వాములమవుతామన్నారు. నేచురల్ ఫుడ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఉత్పత్తి అయ్యే



గ్రీన్ ఎనర్జీలో 1/3 ఏపీలో చేయబోతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వెహికిల్స్ వాడే రోజు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇక వాట్సాప్‌లోనే అన్ని సర్టిఫికేట్స్ పొందవచ్చునని చెప్పారు. వివిధ రంగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయడానికి ముందుకొచ్చే వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. సమర్థవంతమైన నాయకుడు, సుస్థిరపాలన ఉంటే అభివృద్ధి ఉంటుందన్నారు. 2019లో తెలుగు దేశం పార్టీ గెలిచి ఉంటే ఇంత విధ్వంసం జరిగి ఉండేదా? అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రాధాన్యత తెలియని వ్యక్తులు పాలన చేస్తే.. ఎలా ఉంటుందో ఎయిమ్స్‌కి నీళ్లు ఇవ్వలేక పోవడమే అందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో 300 పడకలతో స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేసే దిశగా తాము ఆలోచన చేస్తున్నమని చెప్పారు. పేదలకు అందుబాటులో మెరుగైన పాలన ఇచ్చేలా తాము ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 15 శాతం ఆర్థిక వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు. రాబోయే బడ్జెట్‌ను అందుకు అనుగుణంగా రూపకల్పన చేస్తున్నమని

## జగన్ నోట రోజుకో పిట్ట కథ.. జనం నమ్ముతారా..!

- ఓవైపు కూటమి ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారనే చర్చ
- కూటమి పార్టీల్లోకి వెళ్లేందుకు ఎక్కువమంది ఆసక్తి చూపిస్తున్నారనే ప్రచారం
- ఐదేళ్ల వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనపై ప్రజలు సంతృప్తి చెందకపోవడంతోనే మార్పు కోరుకున్నారనేది సుస్పష్టం.



అమరావతి: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల కాలంలో ఎక్కడ మాట్లాడినా రాబోయేది తమ ప్రభుత్వమేనంటూ ఎంతో ధీమాగా చెబుతున్నారు. ఓవైపు కూటమి ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారనే చర్చ జోరుగా సాగుతున్న వేళ వైసీపీ శ్రేణులు నిరాశతో ఉన్నారు. మరోవైపు తమ రాజకీయ మనుగడ కోసం కూటమి పార్టీల్లోకి వెళ్లేందుకు ఎక్కువమంది ఆసక్తి చూపిస్తున్నారనే ప్రచారం జరుగుతున్న తరుణంలో జగన్ తమ నేతల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకు తమ ప్రభుత్వం వచ్చేస్తోందంటూ.. ప్రస్తుత కూటమి పాలనపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వైసీపీకి మరోసారి అధికారం దక్కడం కష్టమనే అభిప్రాయం, అంచనా వైసీపీ నేతల్లో ఉందని, జగన్‌కు కూడా ఈ విషయం తెలుసని, అయినప్పటికీ పార్టీని కాపాడు కోవడానికి, ప్రస్తుతం ఉన్న నేతలు పార్టీ వీడి వెళ్లకుండా ఉండేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారనే చర్చ జరుగుతోంది.

## శతక్కొట్టిన శుభ్‌మన్ గిల్... ఇంగ్లండ్ ముందు కొండంత టార్గెట్




- అహ్మదాబాద్ లో భారత్ ఇంగ్లండ్
- నిర్ణీత 50 ఓవర్లలో 356 రన్స్ చేసిన భారత్
- ఇంగ్లీష్ జట్టు ముందు 357 పరుగుల భారీ లక్ష్యం
- వన్డేల్లో 7వ శతకం నమోదు చేసిన గిల్
- హాఫ్ సెంచరీలతో రాణించిన కోహ్లీ (52), అయ్యర్ (78)

## ఆటో డ్రైవర్లకు నెలకు రూ.12 వేలు ఇస్తామన్న హామీ ఏమైంది?:

హామీలు అమలు చేయనందుకు నిరసన కార్యక్రమాలు చేపడతామన్న జేఏసీ

ఈ నెల 15న రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్న జేఏసీ

ఈ నెల 24న రాజకీయ పార్టీలతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వెల్లడి



## జీహెచ్ఎంసీలో కొత్త రాజకీయం..

బీఆర్ఎస్ ఎలాంటి ప్లాన్ చేస్తుందనేది ఇప్పుడు అందరిలో ఉత్కంఠ

బీసీలకు అసెంబ్లీలో చట్టం చేసి 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం రీసర్వే చేస్తే కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు సర్వేలో పాల్గొంటారని స్పష్టం



హైదరాబాద్: జీహెచ్ఎంసీ రాజకీయాలు రసవత్తరంగా నడుస్తున్నాయి. జీహెచ్ఎంసీ మేయర్

## తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తున్న బర్డ్ ఫ్లూ..

- బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి చెందుతోందని నిర్ధారణ
- కోళ్లు, గుడ్ల ఎగుమతులు, దిగుమతులను ఆపేసి రెడ్ అలర్ట్ ప్రకటించింది.
- మహారాష్ట్రతో పాటు తెలంగాణలో కూడా బర్డ్ ఫ్లూ కేసులు బైటపడటంతో..
- కొద్ది రోజుల వరకూ జాగ్రత్తగా ఉండితీరాలని పశుసంవర్ధక శాఖ అడ్వైజరీ జారీ చేసింది.

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ విజృంభిస్తోంది.




ఢిల్లి: ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలను బర్డ్ ఫ్లూ వైరస్ భయం వణికిస్తోంది. కొన్నివారాలుగా చాలా చోట్ల ఫారాల్లో లక్షల సంఖ్యలో కోళ్లు మరణించాయి. బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి చెందుతోందని నిర్ధారణ కావడంతో పశుసంవర్ధక శాఖ అడ్వైజరీ జారీ చేసింది. కోళ్లు, గుడ్ల ఎగుమతులు, దిగుమతులను ఆపేసి రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఇది చికెన్ లవర్స్‌కు పెద్ద షాకే. ఇలాంటి పరిస్థితుల్లో కూడా

## శతక్కొట్టిన శుభ్‌మన్ గిల్... ఇంగ్లండ్ ముందు కొండంత టార్గెట్

మొదటి పేజి తరువాయి

అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఇంగ్లండ్ తో జరుగుతున్న మూడో వన్డేలో టీమిండియా భారీ స్కోరు చేసింది. యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ అద్భుత సెంచరీతో చెలరేగడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 356 రన్స్ చేసింది. దీంతో ఇంగ్లండ్ కు 357 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. గిల్ 95 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేయగా... మొత్తంగా 102 బంతుల్లో 112 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ లో 14 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. ఇది అతనికి వన్డేల్లో 7వ శతకం. గిల్ కు తోడుగా విరాట్ కోహ్లీ (52), శ్రేయాస్ అయ్యర్ (78) హాఫ్ సెంచరీలతో రాణించారు. కోహ్లీ, అయ్యర్ తో కలిసి గిల్ శతక భాగస్వామ్యాలు అందించడం విశేషం. ఇంగ్లండ్ బౌలర్లలో అదిల్ రషీద్ 4 వికెట్లు పడగొట్టగా... మార్క్ వుడ్ 2, సకిబ్ మహమూద్, గస్ అట్కిన్సన్, జో రూట్ తలో వికెట్ తీశారు. ఈ మూడు మ్యాచ్ ల సిరీస్ లో ఇప్పటికే రెండు వన్డేల్లో ఓడిన ఇంగ్లండ్... ఈ మ్యాచ్ లోనైనా గెలవాలని చూస్తోంది. కానీ, ఇంత భారీ టార్గెట్ ను ఛేదించడం ఇంగ్లీష్ జట్టుకు అంత సులువు కాదు.

## ఆటో డ్రైవర్లకు నెలకు రూ.12 వేలు ఇస్తామన్న హామీ ఏమైంది?: ఆటో డ్రైవర్ల జేఏసీ

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ ఆటో డ్రైవర్లకు నెలకు రూ.12 వేలు ఇస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని, కానీ దీనిని నెరవేర్చడం లేదని తెలంగాణ ఆటో డ్రైవర్ల జేఏసీ మండిపడింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త నిరసనలను చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు జేఏసీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ నెల 15న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలతో పాటు 24న అన్ని రాజకీయ పార్టీలతో రాష్ట్ర స్థాయి సమావేశాలు ఏర్పాటు చేస్తామని జేఏసీ కన్వీనర్ వెంకటేశ్ తెలిపారు. ఆటో డ్రైవర్ల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక, వారిని విస్మరించిందని అన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు పిలుపునిచ్చామని, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటికి పిలిపించుకుని చర్చించారని, నాలుగు నెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఆటో డ్రైవర్లకు నెలకు రూ.12 వేలు ఇస్తామన్న ప్రకటన ఏమైందని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఫ్రాన్స్ లో మోదీ పర్యటన

మొదటి పేజి తరువాయి

అమరులైన భారతీయ సైనికులకు మోదీ నివాళులు అర్పించారు. మెజార్గ్విస్ మిలిటరీ శ్మశాన వాటిక వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మోదీతో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ కూడా భారత జవాన్లకు నివాళులు అర్పించారు. మోదీ తన పర్యటనలో భాగంగా మాసేలో భారత నూతన కాన్సులేట్ ను కూడా ప్రారంభించారు. దీని గురించి ఆయన వ్యాఖ్యానిస్తూ... మాసేలోని భారత కాన్సులేట్ ద్వారా ఇరుదేశాల బంధం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కాన్సులేట్ భారత్-ఫ్రాన్స్ దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక, పరస్పర ప్రజా సంబంధాల పటిష్టతకు వారధిలా నిలుస్తుందని అభివర్ణించారు. ఈ కాన్సులేట్ ప్రారంభోత్సవంలో కూడా ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ పాల్గొన్నారు.

## తిరుపతిలో తొక్కిసలాటపై సీబీఐ విచారణ..

మొదటి పేజి తరువాయి

టికెట్ల కోసం జరిగిన తొక్కిసలాటపై సీబీఐ విచారణ జరపాలంటూ.. కర్నూలుకు చెందిన ప్రభాకర్ రెడ్డి ఏపీ హైకోర్టులో గతంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. 2025, జనవరి 10వ తేదీ ముక్కోటి ఏకాదశి. ఈ నేపథ్యంలో తిరుమలలో 10 రోజుల పాటు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం భక్తులకు కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. ఆ క్రమంలో జనవరి 9వ తేదీ తెల్లవారుజాము నుంచి టోకెన్లు జారీ చేయనున్నట్లు టిటిడి ప్రకటించింది. అందుకోసం తిరుపతిలోని ఎనిమిది ప్రాంతాల్లో 94 టోకెన్ జారీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందుకోసం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పిల్లాపాపలతో సహా భారీగా తిరుపతికి వచ్చి చేరుకున్నారు. అయితే బైరాగి పట్టెడ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రంలో సిబ్బంది ఒకరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో అతడిని ఆస్పత్రికి తరలించేందుకు క్యూ లైన్ గేట్‌ను తెరిచారు. టోకెన్లు జారీ చేసేందుకు క్యూలైన్లు తెరిచారని భావించిన భక్తులు ఒక్కసారిగా తోసుకురావడంతో ఈ తొక్కిసలాట ఘటన జరిగింది. ఈ తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై టీటీడీ చైర్మన్ సైతం క్షమాణలు చెప్పారు. అలాగే మృతులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. అలాగే క్షతగాత్రులకు సైతం నష్ట పరిహారం అందించారు. అలాగే వారికి మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ తొక్కిసలాట ఘటనపై సీబీఐతో దర్యాప్తు చేయించాలంటూ ఇద్దరు వ్యక్తులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే ఈ ఘటనపై న్యాయ విచారణకు ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు అవసరం లేదని హైకోర్టు అభిప్రాయపడింది. దీంతో ఈ పిల్‌ను కోర్టు కొట్టి వేసింది.

## చెరువుల ఆక్రమణలపై 'హైడ్రా' ఉక్కుపాదం..

బఫర్ జోన్‌ల్లో కొందరు తమ భూమి ఉందని మట్టితో చెరువును పూడ్చారు. అలా పూడ్చిన స్థలంలో కొన్ని షెడ్లు నిర్మించి, వాటిని కిరాయికి కూడా ఇచ్చారు. దీనిపై మేడ్చల్, దుండిగల్, గండిమైసమ్మ, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సర్వే నిర్వహించిన నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించారు.

జీహెచ్ఎంసీ కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తిస్తుంది..

దీనికితోడు స్థానికంగా ఉన్న కొంతమంది చెరువులో మట్టిని నింపుతున్నారని హైడ్రా అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం చెరువులో మట్టి నింపుతున్న టిప్పర్‌ను ఆర్‌డీఏఫ్, నీటిపారుదల, హైడ్రా అధికారులు పట్టుకొని పేట్‌బషీరాబద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు మట్టిని నింపుతున్న టిప్పర్ యజమానిపై కేసు నమోదు చేశారు. దీనిపై స్పందించిన హైడ్రా అధికారులు తుమ్మారు చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో వెలిసిన రేకుల షెడ్లు, ప్రహరీని పోలీసుల సహాయంతో నేలమట్టం చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, చెరువులకు పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు.

కూల్చివేతలతో సరిపెడతారా?

తుమ్మారు చెరువు 44 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, సగం మేర కబ్జాకు గురైంది. దుండిగల్, గండిమైసమ్మ మండల పరిధిలోని దూలపల్లి గ్రామ ప్రభుత్వ సర్వే నంబరు 1, 2లో ఉంది. మరికొంత మేడ్చల్ మండలం, గుండ్లపోచంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబరు 388, 523, 524, 534, 535, 536, 537ల్లో అదేవిధంగా కాజాగూడ గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 29లో విస్తరించి ఉంది. ఈ చెరువులో వెలసిన అక్రమ షెడ్లను కూల్చివేసిన హైడ్రా, ఇరిగేషన్ అధికారులు ఇకముందు కూడా కబ్జాకు గురికాకుండా ఉండేందుకు చర్యలు చేపడతారా? లేక కూల్చివేతలతోనే సరిపెడతారా? అనే సందిగ్ధంలో ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు సమన్వయంతో కబ్జాకు గురవుతున్న తుమ్మారు చెరువును కాపాడి, రాబోయే తరానికి అందజేయాలని స్థానికులు కోరుతున్నారు.

## రేవంత్.. 12 రోజులు దాటినా జీతాలెక్కడ?: హరీష్‌రావు

ఎదుర్కొంటున్నారు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేరు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీరికి ఏం సమాధానం చెబుతారు?. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు.. ఇది ప్రజా పాలన కాదు, ప్రజా వ్యతిరేక పాలన. హోంగార్డులకు వేతనాలు తక్షణం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 16వేలకు పైగా ఉన్న హోం గార్డులకు 12 రోజులు గడుస్తున్నా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు. చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హోంగార్డులు.. చేతిలో చిల్లిగవ్వలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## జీహెచ్ఎంసీలో కొత్త రాజకీయం..

గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శోభన్ రెడ్డిలపై అవిశ్వాస కత్తి వేలాడుతోంది. ఈ సమయంలో బీఆర్ఎస్ ఎలాంటి ప్లాన్ చేస్తుందనేది ఇప్పుడు అందరిలో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత పాలక మండలికి నాలుగేళ్లు పూర్తి కావడంతో ఏ క్షణంలోనైనా మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ప్లాన్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జీహెచ్ఎంసీ రాజకీయాలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. మేయర్, డిప్యూటీ మేయర్ అవిశ్వాసంపై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా మేయర్, డిప్యూటీ మేయర్ అవిశ్వాసంపై నిర్ణయం ఉంటుందని చెప్పారు. నెంబర్ గేమ్‌ను బట్టి మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం ఉంటుందని తెలిపారు. బీసీ మూవ్‌మెంట్ తెలంగాణ రాష్ట్రంలో బలంగా ఉందని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన కులగణన సర్వేలో చాలా తప్పులు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్ చేసిన సర్వేలో బీసీలు 51శాతం మంది ఉన్నారన్నారు. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు 90శాతం మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో కోటి మందికి పైగా పిల్లలున్నారని చెప్పారు. రాష్ట్రంలో 60లక్షల మందికి లెక్కలు లేవన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు అసెంబ్లీలో చట్టం చేసి 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు ఇస్తే బీసీలు ఒప్పుకోరని చెప్పుకొచ్చారు. పునర్విభజన జరిగితే అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు తెలంగాణకు తగ్గుతాయన్నారు. ప్రభుత్వం రీసర్వే చేస్తే కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు సర్వేలో పాల్గొంటారని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేశాక రేవంత్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బీసీ సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.


# తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తున్న బర్డ్ ఫ్లూ..

మొదటి పేజి తరువాయి

ముక్క లేనిదే ముద్ద దిగదని భీష్మించుకుని కూర్చుంటే అయిపోతారు. సో ఈ విషయంలో కొద్ది రోజులు మీరు జాగ్రత్తగా ఉండాల్సిందే.

### బర్డ్ ఫ్లూ విజృంభిస్తోంది.. ఈ కొద్ది రోజులు జాగ్రత్త..

ప్రస్తుతం ఏపీ, తెలంగాణల్లో ఒక్కటే కాదు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ విజృంభిస్తోంది. అంతటా ఫారాల్లో పెంచుతున్న కోళ్లు బర్డ్ ఫ్లూతో పెద్ద సంఖ్యలో మరణిస్తున్నాయి. గోదావరి జిల్లాల్లో వేలాది కోళ్ళు చనిపోయాయి. మహారాష్ట్రతో పాటు తెలంగాణలో కూడా బర్డ్ ఫ్లూ కేసులు బైటపడటంతో.. చనిపోయిన కోళ్లనుండి శాంపిల్స్ సేకరించి టెస్టులు చేపట్టారు. పెరవలి మండలం కానూరు గ్రామంలో తీసుకున్న కోళ్ల శాంపిల్స్ లో బర్డ్ ఫ్లూ పాజిటివ్ గా నిర్ధారణ అవ్వడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. తూర్పుగోదావరి జిల్లా కానూర్, పశ్చిమ గోదావరి సహా అనేక చోట్ల ఇప్పటికే ప్రభుత్వ అధికారులు చికెన్ షాప్ లను మూసి వేయించారు. ముఖ్యంగా ఇప్పటికే బర్డ్ ఫ్లూ సోకిన ప్రాంతాల్లో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. అందుకని ముక్క లేకుండా మాకు ముద్ద దిగదు అనుకునేవాళ్లు ఈ కొద్ది రోజుల వరకూ జాగ్రత్తగా ఉండితీరాలని పశుసంవర్ధక శాఖ అడ్వైజరీ జారీ చేసింది.



### ఇలా చేస్తే బర్డ్ ఫ్లూ సోకే అవకాశం..

బర్డ్ ఫ్లూ వైరస్ సహజంగా జంతువులు, పక్షుల నుంచి మనుషులకు సోకుతుంది. ఎక్కువగా కోళ్ళనుండి వ్యాప్తి చెందే అవకాశముంటుంది. బర్డ్ ఫ్లూ బారినపడ్డ జంతువులు, పక్షులకు దగ్గరగా ఎక్కువసేపు గడిపినా.. ఈ వ్యాధి సోకిన కోళ్లను తిన్నా మనుషులకు వ్యాపించే అవకాశముంటుంది. చికెన్‌ను బాగా శుభ్రం చేసి ఉడికించడం ద్వారా అందులోని వైరస్ చనిపోయే అవకాశముంటుంది. ఉడికీ ఉడకని చికెన్ తినడంద్వారా ఇది మనుషులకు వ్యాపించే ప్రమాదముంది. అందుకే ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాప్తి ఎక్కువగా వున్న నేపథ్యంలో చికెన్ తినకుండా వుండటమే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

### బర్డ్ ఫ్లూ అంటు వ్యాధి కాదు.. ఈ లక్షణాలుంటే జాగ్రత్త..

బర్డ్ ఫ్లూ అనేది అంటువ్యాధి కాదు. ఒకరి వ్యక్తి నుంచి మరొకరికి వ్యాపించదు. కానీ జంతువులు, పక్షుల నుంచి మనుషులకు మాత్రం వ్యాపిస్తుంది. పక్షుల్లో ఇది మరణాలకు దారితీస్తుంది. అలాగే మనుషుల్లో కూడా సమయానికి వైద్యం అందకుంటే ఇది ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించగానే వైద్యసహాయం పొందడం ఉత్తమం. బర్డ్ ఫ్లూ సోకితే 2 నుండి 6 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. జ్వరం, జలుబు, ముక్కుకారడం, శ్వాస తీసుకోడంలో ఇబ్బంది, ముక్కు మూసుకుపోవడం, గొంతునొప్పి, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

# చంద్రబాబుపై ఆ కేసు ఎందుకు పెట్టకూడదు

మొదటి పేజి తరువాయి

అలాగే ప్రలోభ పెట్టారని ఆరోపించారు. అన్యాయాలు చేసి గెలిచామంటూ గొప్పగా చెప్పుకుంటున్నారంటూ టీడీపీ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. ఇంతకంటే నిస్సిగ్గుతనం ఉంటుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. మన ప్రభుత్వంలో టీడీపీ రెండే రెండు మున్సిపాల్టీలు విజయం సాధించిందని.. అది కూడా మనం గట్టిగా తుమ్మి ఉంటే అవి కూడా వారికి వచ్చేవి కావన్నారు. కానీ మనం ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నామని.. ఆ ఫలితాలను గౌరవించామని చెప్పుకొచ్చారు. టీడీపీ తప్పుడు సంప్రదాయాలకు పాల్పడుతోందంటూ విమర్శించారు. మార్చి నాటికి స్థానిక సంస్థలకు నాలుగేళ్ల పదవీ కాలం ముగియబోతోందని చెప్పారు. తమ వాళ్లని పదవుల్లో కూర్చోబెట్టడానికి ప్రభుత్వంలో ఉన్న వాళ్లు ప్రయత్నిస్తారన్నారు.

### రాబోయే రోజుల్లో మరిన్నిదొంగ కేసులు..

మన వాళ్లను భయపెట్టడానికి, లొంగ తీసుకోవడానికి, ప్రలోభపెట్టడానికి ప్రయత్నిస్తారని తెలిపారు. రాబోయే రోజుల్లో మనపై మరిన్ని దొంగ కేసులు పెడతారు.. అరెస్టులు సైతం చేస్తారని పేర్కొన్నారు. అయితే ఎల్లకాలం పరిస్థితులు ఇలాగే ఉండిపోవని.. రానున్న మన ప్రభుత్వంలో అందరికీ దగ్గరుండి మేలు చేస్తామని గుంటూరు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులకు మాజీ సీఎం వైఎస్ జగన్ హామీ ఇచ్చారు.

### జగన్ 1.0 ప్రభుత్వం..

ఇక 2019 -2024 మధ్య జగన్ 1. ప్రభుత్వం నడిచిందన్నారు. ఆ సమయంలో ఎలాంటి లంచాలకు తావు లేకుండా రూ.2.71లక్షల కోట్ల డీబీటీ చేశామని గుర్తు చేశారు. అయితే కోవిడ్ వల్ల ఆదాయాలు తగ్గినా.. ఖర్చులు పెరిగినా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామన్నారు.



కనీవినీ ఎరుగని అభివృద్ధి చేశామని.. మనం చేసిన అభివృద్ధి ప్రజల కళ్లముందే ఉందని తెలిపారు.

### మేనిఫెస్టో సైతం చెత్తబుట్టలో..

ప్రస్తుతం సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎగరగొట్టారని.. మేనిఫెస్టోను సైతం చెత్తబుట్టలోకి విసిరేశారని మండిపడ్డారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. చంద్రబాబు చెప్పిన ప్రతి పథకం అబద్ధం, మోసమని ఆయన అభివర్ణించారు. మొన్నటి ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. కానీ 10 శాతం ఓట్లు తగ్గాయన్నారు. అందుకు కారణం.. వారిలా తాను అబద్దాలు చెప్ప లేక పోవడమేనన్నారు.

జగన్ మరో 25 నుంచి 30 ఏళ్లు..

జగన్ మరో 25 నుంచి 30 సంవత్సరాల పాటు రాజకీయాల్లో ఉంటాడని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఇన్ని బటన్లు నొక్కినా మనకే ఈ పరిస్థితి ఉంటే.. రేపు ఇచ్చిన మాటను గాలి కొదిలేసిన ఈ ప్రభుత్వంలో ఉన్న వారి పరిస్థితి ఏమిటి? అని వైఎస్ జగన్ సందేహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోతే చొక్కాలు పట్టుకోవాలని వాళ్లే అన్నారని గుర్తు చేశారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ అన్నారు...ఇప్పుడు బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ అయిందంటూ ఎద్దేవా చేశారు.

ఏ పని జరగాలన్నా లంచాలు..

ఇసుక, లిక్కర్‌లో స్కామ్‌లు చేస్తున్నారని ఆరోపించారు. ఏ పని జరగాలన్నా లంచాలు ఇవ్వాల్సిందేనని చెప్పారు. అలాగే యథేచ్ఛగా పేకాట క్లబ్బులు నడుస్తున్నాయని మండిపడ్డారు. ప్రశ్నిస్తున్న వారిపై 111 సెక్షన్ల కింద కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రవాదులపై పెట్టే కేసులు పెట్టి వేధించి.. జైళ్లలో పెట్టారన్నారు.

రాబోయేది జగన్ 2.0 పాలన..

రాబోయేది జగన్ 2. పాలన అని ఆయన జోస్యం చెప్పారు. చట్టవిరుద్ధంగా, అన్యాయాలు చేసేవారెవ్వరినీ వదిలిపెట్టమని ఆయన స్పష్టం చేశారు. మన పరిపాలనలో రెండున్నర సంవత్సరాలు కోవిడ్ ఉందని గుర్తు చేసుకున్నారు. అందుకే కార్యకర్తలకు చేయాల్సింది చేయ లేకపోయామని వివరించారు. జగన్ 2.లో ప్రతి కార్యకర్తకు తాము తోడుగా ఉంటామని స్పష్టం చేశారు. వాళ్ల ఇంటిలో పెద్దన్నగా వారి తోడుగా ఉంటానని ఈ సందర్భంగా వారికి వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు.

# భారీ అగ్నిప్రమాదం.. పెద్ద ఎత్తున ఆస్తి నష్టం

మొదటి పేజి తరువాయి

విజయవాడ, ఫిబ్రవరి 12: విజయవాడ నగరంలోని సితార గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన జలకన్య ఎగ్జిబిషన్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఎగ్జిబిషన్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఎగ్జిబిషన్‌లో వంట సామాగ్రిలో గ్యాస్ బండలు ఉండడంతో.. అవి సైతం పేలాయి. ఈ ప్రమాదంతో ఈ ఎగ్జిబిషన్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందితోపాటు పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదం ఘటనపై విజయవాడ వెస్ట్ డివిజన్ ఏసీపీ ఎన్ఎస్వీకే దుర్గారావుకు ఫోన్ చేసి హో మంత్రి అనిత ఆరా తీశారు. ఈ ప్రమాదంలో ప్రాణ, ఆస్తి నష్టం ఏమైనా జరిగిందా?



అంటూ వివరాలు అడిగి ఆమె తెలుసుకున్నారు. గ్యాస్ సిలిండర్ పేలుడు కారణంగానే మంటలు వ్యాపించాయని.. అయితే వాటిని అదుపులోకి తీసుకు వచ్చామని హోం మంత్రి అనితకు ఆయన వివరించారు. ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందని.. దాంతో ఎగ్జిబిషన్‌లోని దుకాణాలు దగ్ధమైనాయని మంత్రి అనితకు ఏసీపీ దుర్గారావు తెలియజేశారు. వేసవి ప్రారంభమైన నేపథ్యంలో అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా వ్యాపారులు బాధ్యతగా వ్యవహరించేలా చూడాలని పోలీసు ఉన్నతాధికారులను హోం మంత్రి అనిత ఆదేశించారు. ఇక ఇదే అగ్ని ప్రమాదంపై విజయవాడ నగర మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ మాట్లాడుతూ.. ఈ అగ్ని ప్రమాదానికి కారణం గ్యాస్ సిలిండర పేలడమే కారణమన్నారు. ఈ ప్రమాదంలో రెండు షెడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని తెలిపారు. భారీ ఆస్తి నష్టం సంభవించిందని చెప్పారు. అయితే ఈ ఎగ్జిబిషన్‌కి పర్మిషన్ టైమ్ అయిపోయినప్పటికీ ఎందుకు ఉంచారనే అంశంపై విచారణ చేపట్టామని పేర్కొన్నారు. ఈ జనవరి 28వ తేదీతో ఈ ఎగ్జిబిషన్‌కి పర్మిషన్ అయిపోయిందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు మీద ఎఫ్ఐఆర్ ఫైల్ చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ప్రమాదం నేపథ్యంలో ఇక్కడున్న పక్షులు, జంతువులను సురక్షిత ప్రాంతానికి తరలించామని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ చెప్పారు. అయితే ఈ భారీ అగ్ని ప్రమాదంలో ఎక్కడ ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని ఆయన పేర్కొన్నారు.

# జగన్ నోట రోజుకో పిట్ట కథ.. జనం నమ్ముతారా..!

మొదటి పేజి తరువాయి

జగన్ ఈ మధ్య కలలు బాగా కంటున్నారనే అభిప్రాయం కొంతమంది నుంచి వ్యక్తమవుతోంది. ఐదేళ్ల వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనపై ప్రజలు సంతృప్తి చెందకపోవడంతోనే మార్పు కోరుకున్నారనేది సుస్పష్టం. ఐదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి ఆగిపోయిందనే విషయం ఏపీ ప్రజలకు తెలుసు. రాష్ట్ర అభివృద్ధి కోసం గత ఏడాది జరిగిన ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకున్నారు. కూటమి ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించారు. జగన్ గొప్పగా పాలించి ఉంటే ప్రజలు ఐదేళ్లకే మార్పు ఎందుకు కోరుకున్నారనేదానికి జగనే సమాధానం చెప్పాలి.

రోజుకో పిట్ట కథ..

జగన్ 2.0 అంటూ ఇటీవల కాలంలో తెగ ఊదరగొడుతున్నారు. ఈసారి అధికారంలోకి వస్తే మూడు దశాబ్దాలు తమదే అధికారం అంటూ ప్రతిచోట ప్రసంగిస్తున్నారు. తాజాగా గుంటూరు జిల్లా వైసీపీ నేతలతో జరిగిన సమావేశంలోనూ ఇదే పిట్ట కథ చెప్పుకొచ్చారు జగన్. తాను ఐదేళ్లు అద్భుతంగా పాలించానని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని వ్యాఖ్యానిస్తున్నారు. జగన్ 1.0 పాలన చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా జరిగిందని, జగన్ 2.0 కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారంటూ జగన్ చెబుతున్నారు. వాస్తవానికి జగన్ 1.0 పాలన అద్భుతమైతే ప్రజలు వరుసగా మరోసారి జగన్‌ను గెలిపించేవారు. సంక్షేమ పథకాల పేరుతో అన్ని వర్గాలను ఆకట్టుకునేందుకు ప్రయత్నించినా ప్రజలు మాత్రం జగన్ మాయలో పడలేదు. ఇవ్వన్నీ తెలిసినప్పటికీ జగన్ 2.0 అంటూ ఎందుకు పిట్టకథలు చెబుతున్నారనే చర్చ జరుగుతోంది.

### ఇక మారరా..

పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు పార్టీ చీఫ్‌గా జగన్ నెక్స్ట్ అధికారంలోకి వచ్చేది తామేనని చెప్పడం వరకు ఎలాంటి అభ్యంతరం



లేదు. కానీ ఐదేళ్లు అద్భుత పాలన తర్వాత ప్రజలు ఎందుకు పక్కనపెట్టారనేదానికి మాత్రం సమాధానం చెప్పడంలేదు. ఎమ్మెల్యే హోదాలో శాసనసభకు వెళ్లి ప్రజల సమస్యలను ప్రస్తావించకుండా.. పార్టీ కార్యకర్తల సమావేశంలో తమదే అధికారం అంటూ పిట్టకథలు చెప్పడం ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.



# రాష్ట్రంలో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రీసర్వే నిర్వహించనున్నట్లు వెల్లడి

సర్వేలో పాల్గొనని వారి కోసం ఈ నిర్ణయం తీసుకున్నామన్న ఉపముఖ్యమంత్రి

### రాష్ట్రంలో 3.1 శాతం జనాభా సర్వేలో పాల్గొనలేదని వెల్లడి

తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కులగణన చేపడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు సర్వే నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇదివరకు చేసిన సర్వేలో పాల్గొనని వారి కోసం మరోసారి కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 3.1 శాతం మంది ఇదివరకు జరిపిన సర్వేలో పాల్గొనలేదని, ఈ నేపథ్యంలో వారిని రాష్ట్ర జనాభా లెక్కల్లోకి తీసుకురావడం కోసం మరోసారి సర్వే చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 25 రోజుల పాటు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. ఈ సర్వేతో పాటు కులగణన కూడా చేపట్టి ఇందుకు సంబంధించిన నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

## నారువా నుండి మోటారు సైకులపై కుంభమేళాకు



రణస్థలం: శ్రీకాకుళం జిల్లా,ఎచ్చెర్ల నియోజక వర్గం,రణస్థలం మండలం, నారువ పంచాయితీ నుండి కుంభమేళాకు వెళ్తున్న భక్తులు,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రీ అయినందువలన తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ నిద్రబంగి.రామకృష్ణ ఆధ్వర్యం లో 5 బైక్ లతో నారువ గ్రామం రామ మందిరం నుండి కుంభమేళా యాత్రకు,కాశి మరియు అయోధ్య దర్శించుకొనుటకు వెళ్తున్నామని రామకృష్ణ తెలిపారు.

## శ్రీ మహాలక్ష్మీ తల్లీ జాతర ఘనంగా నిర్వహణకు సహకరించిన భక్తులకు కృతజ్ఞతలు





రణస్థలం : శ్రీ మహాలక్ష్మీ తల్లి జాతర ను జయప్రదం చేయడం లో సహకరించిన ప్రతీ ఒక్కరికీ దన్యవాదములు తెలియజేసిన ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి ఎచ్చర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్). మూడు రోజుల జరిగే జాతర ప్రశాంతంగా నిర్వహణకు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టి, విజయవంతం చేయడంలో కీలక పాత్ర వహించిన పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదములు.. అలాగే విద్యుత్ శాఖ వారికి, రెవిన్యూ శాఖ వారికి, పంచాయతీ రాజ్ శాఖ వారికి, అగ్నిమాపక శాఖ వారికి, ఆరోగ్య శాఖ వారికి కృతజ్ఞతలు.. మరియు అనుక్షణం ప్రజలకు జాతర విశేషాలను అందించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు .. అమ్మవారి సేవలో పాల్గొన్న స్వచ్ఛంద సేవకులకు .. రాజకీయాలకు అతీతంగా పాల్గొన్న పార్టీల ప్రతినిధులకు ..అభినందనలు తెలిపారు. జాతరకు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందిన అశేష భక్త జనావళికి... శ్రీమహాలక్ష్మి తల్లి ఆలయ కమిటీ తరుపున హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేసిన ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి ఎన్ ఈ ఆర్.

## విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగంపై శ్రద్ధ అవసరం, మండల విద్యాసకాధికారిని బి.లావణ్యా,




రణస్థలం : ప్రతీ విద్యార్ధికి విద్యతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించేవిధంగా తల్లితండ్రులతోపాటు ఉపాద్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని రణస్థలం మండల విద్యాసకాధికారిని బి . లావణ్యా సూచించారు. జాతీయ నులుపురుగుల దినోత్సవం సందర్భంగా కె జి బి వి పాఠశాలలో ఆమె విద్యార్థినీలకు డివర్మిన్ టెబ్లెట్స్ వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్ధినీలు ఆరోగ్యానికి అవసరమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఎవరైతే ఆరోగ్యంగా ఉంటారో వారే ఆనందంగా ఉంటారని అప్పుడే బాగా చదువుకోగలరని ఆమె తెలిపారు. ప్రభుత్వం వారు అందించే మధ్యాహ్న బోజన పథకాన్ని మెనూ ప్రకారం అందించాలని ప్రిన్సిపాలకి సూచించారు. ముందుగా పాఠశాలలో నిర్వహించే పరీక్షలను పర్శిలించారు. ఆమెతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## అర్చకుని పై దాడి అమానుషం

### అఖిలభారత బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ



వేంపల్లి : సమాజ హితమే ధ్యేయంగా సనాతన ధర్మమే ఊపిరిగా పనిచేస్తున్న అర్చకులపై దాడి చేయడం అమానుషమని అఖిలభారత బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ అన్నారు. ఈ మేరకు స్థానిక వాసవి కళ్యాణ మండపం లో హిందూ సంఘాలు తో కలిసి మూతులకు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఉన్న ప్రముఖ పుణ్య క్షేత్రం చిలకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి ని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు.ఈ దేశంలో సనాతన ధర్మాన్ని కాపాడడమే ధ్యేయంగా పనిచేస్తూ మన సంస్కృతి సంప్రదాయాలను సమాజంలోనికి తీసుకు వెళ్తున్న అర్చకులను అసభ్య పదజాలంతో దూషించి దాడి చేసిన రామరాజ్యం వ్యవస్థాపకులు వీర రాఘవరెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకొని అతనిని అరెస్టు చేయాలని అన్నారు సమాజంలో ఇటువంటి ఘటనలు జరుగుతున్నప్పుడు అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని ఆయన అన్నారు ఇలాగే చూస్తూ ఉంటే మన సంస్కృతి మీద ధర్మం మీద దాడి జరిగే ప్రమాదం ఉందని ఆయన అన్నారు ఇటువంటి సంఘటనలను యావత్తు హిందువులు ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు ఆంధ్రప్రదేశ్లో హిందువులను ఏకం చేస్తూ నిర్వహించిన హైందవ శంఖారావం విజయవంతమైనప్పటికీ ఇలాంటి ఘటనలు జరగడం చాలా బాధాకరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రసాద్ శర్మ, మురళి భాజపాజిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, బీజేపీ నాయకులు దొంతు సుమన్, రంగారెడ్డి,కుమార్, సునీల్ కుమార్, ఈశ్వర్ రెడ్డి, చరణ్, సురేష్ శివ, నాయకులు అంజన్ కుమార్,సుబ్బారావు, చందు, వినోద్,మహేష్ గంగిరెడ్డి సుబ్బారావు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్ ను త్వరగా ప్రారంభించాలి తులసి రెడ్డి.



వేంపల్లి ::రైతు బజార్ ను త్వరగా వినియోగం లోకి తీసుకురావాలని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మంగళ వారం వేంపల్లి రైతు బజార్ ను కాంగ్రెస్ నాయకులు సందర్శించారు ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అటు రైతులకు,ఇటు కొనుగోలు దారులకు ఉభయ తారకంగా వుంటుందన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 1 కోటి 20 లక్షల రూపాయలతో వేంపల్లి లో రైతు బజార్ ను సర్వాంగ సుందరంగా నిర్మించిందన్నారు.8 రూములు,44 స్టాళ్లు వున్నాయి ప్రజలకు,రైతులకు అందుబాటులో వుంది ఒకటిన్నర సంవత్సరం క్రిందటే నిర్మాణాలు పూర్తి అయ్యాయి. మార్కెటింగ్ శాఖ,పంచాయితీ శాఖల మధ్య సమన్వయం లేని కారణంగా ఇప్పటివరకు వినియోగం లోకి రాలేదన్నారు ఇలాగే కొనసాగితే నిర్మాణాలు శిథిలావస్థకు చేరుకుంటాయను ప్రస్తుతం రైతులు,కాయగూరలు,ఆకు కూరలు ,పండ్లు అమ్ముకునేవారు రోడ్ల ప్రక్కన ఎండకు ,వానకు తడుస్తూ,దుమ్ము ధూళితో అపరిశుభ్ర వాతావరణంలో అమ్ముతున్నారు.జిల్లా అధికార యంత్రాంగం,రాష్ట్ర ప్రభుత్వం ఈ రైతు బజార్ ను త్వరగా వినియోగం లోకి తీసుకురావాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు డాక్టర్ సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,వేమా నాగ రాజా,వెంకటేష్, మహ బూబ్ భాషా,బద్రి నాథ్,నాగరాజు,అయిచర్ రమణ,వినయ్,సిబ్బంది రుచితా రెడ్డి,సుకూర్,దీవెనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారికి భూములు కోల్పోయే రైతులకు న్యాయం చేస్తాం జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్




వేంపల్లె . : జాతీయ రహదారి నాలుగు లైన్ల రోడ్డులో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం పంపిణీలో న్యాయం చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదిత్య సింగ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం సమీపంలోని వైఎస్ఆర్ సభా భవనంలో చాగలమర్రి - రాయచోటి జాతీయ రహదారి నిర్మాణంలో భూములు, స్థలాలు, పక్కా గృహాలు కోల్పోయే బాధితులతో జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ సమావేశం అయ్యారు. బాధితుల అభిప్రాయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదిత్య సింగ్ అడిగి తెలుసుకున్నారు. నాలుగు లైన్ల రహదారిలో పంటలు పండే భూములు కోల్పతున్నామని కాబట్టి ఎకరాకు 3కోట్లు ఇవ్వాలని జెసిని బాధితులు, రైతులు కోరారు. వేంపల్లెలో భూములకు విలువ పెరగడంతో అధికంగా ధరలు ఉన్నాయాని దానికి తగ్గట్లు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని చెప్పారు. తక్కువ ధర ఇవ్వడం వలన రైతులు చాలా నష్ట పోతారని కాబట్టి అధికారులు ఆలోచించాలని పలువురు రైతులు జెసి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు జాతీయ రోడ్డులో భూములు, స్థలాలు, గృహాలు కోల్పోయే వారికి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందని జెసి రైతులకు చెప్పారు. రైతులు కోరే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పారు. పరిహారం ఎవరూ నష్ట పోకుండా అధికంగా పరిహారం ఇప్పించడం జరుగుతుందని చెప్పారు. చాగలమర్రి - రాయచోటి జాతీయ 440 రహదారిలో వేంపల్లె మండలం వ్యాప్తంగా 127 మందికి చెందిన 42 ఎకరాలు వ్యవసాయ భూమి రోడ్డుకు సేకరించినట్లు చెప్పారు. ఎకరాకు 32 లక్షలు ఇస్తామని భూములు కోల్పోయే బాధితులకు చెప్పినట్లు ఆమె తెలిపారు. రోడ్డుకు సేకరించిన భూములకు కేటగిరిలుగా విభజించి పరిహారం ఇస్తామని చెప్పారు. స్థలాలకు, భూములకు, గృహాలకు ధరలను నిర్ణయించి త్వరితగతిన అవార్డును ప్రకటించడం జరుగుతుందని చెప్పారు. గతంలో కూడ రెండు సార్లు లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ భూములను కబ్జా చేశారని వాటిపై దృష్టి పెట్టాలని జెసికి విలేకరులు కోరగా కబ్జాకు గురైన భూములపై దృష్టి పెట్టాలని జిల్లాలోని ఆర్డీవోలకు ఇప్పటికే ఆదేశాలు కూడ ఇచ్చినట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు కూడ తీసుకొని భూములను వెనక్కి తీసుకోవడం జరుగుతుందని జెసి చెప్పారు. రెవెన్యూ సిబ్బంది కూడ కబ్జాకు గుర్కెన భూములను పరిశీలించాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, తాహసిల్దారు హరినాథ్ రెడ్డి, ఆర్ఐ లోకేష్, విఆర్ఓలు, రైతులు బాధితులు పాల్గొన్నారు.

# వైసిపి కౌన్సిలర్, మరో 20 మంది టిడిపిలోకి చేరిక

### చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు చూసి వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు

### మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగూట్ల మధుసూదన్ రెడ్డి




పులివెందుల : చంద్రబాబు నాయుడు పాలనలోరాష్ట్ర అభివృద్ధి, బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ సూపర్ సిక్స్ పథకాల కు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ లోకి వైఎస్ఆర్పిసి చెన్నా రెడ్డి కాలనీ 30వ వార్డు కౌన్సిలర్ కొట్లూరు షాహీద , మరో 20 మంది మంగళవారం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షాహిదమాట్లాడుతూ గత వైసిపి పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని, చంద్రబాబు నాయుడు పాలనలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు కు ఆకర్షితులై వైకాపాను వీడి టిడిపిలో చేరడం జరిగిందన్నారు. వైకాపా పార్టీలో ఎంత కష్టపడినా కొంతమందికే ప్రాధాన్యత ఉందని కష్టపడి పని చేసినవారికి గుర్తింపు లేదన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో టిడిపి మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. మున్సిపా లిటీ టిడిపి కైవసం చేసుకునేందుకు కష్టపడి పని చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి అందరికీ న్యాయం చేసుకుంటూ పోతున్నదని ఆమె అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఏమి న్యాయం జరగలేదని, కూటమి ప్రభుత్వంలో చేరితే ప్రజలకు కూడా నేను న్యాయం చేసేందుకు వీలుంటుందని ఉద్దేశంతో మధుసూదన్ రెడ్డి సమక్షంలో సిద్దయ్య మరో 20 మంది కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరామని ఆమె అన్నారు. అనంతరం తూగుట్ల మధు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో మున్సి పాలిటీలో ఎన్నో అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్నాయని, ముఖ్యంగా కొన్నిచోట్ల రోడ్లు,భూగర్భ డ్రైనేజీ నీటి సమస్యలు కూడా ఉన్నాయని,ఈ సమస్యలను పులివెందుల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి దృష్టికి తీసుకువెళ్లి అన్ని సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు.రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపాలిటీలో విజయకేతనం ఎగరవేయడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్ర మంలో తెదేపా సీనియర్ నాయకులు సిద్ధారెడ్డి, టిడిపి మాజీ కౌన్సిలర్ పద్మావతి, అంజి, భాష, చాంద్ బాషా, బాబావలి, కమల్ భాష, షాజహాన్, శీను, రాజవల్లి, రోషన్ వల్ల, ముబారక్ , తెలుగు దేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు...

### వేడుకగా అంకురార్పణ మహోత్సవం

పులివెందుల : భారతదేశంలో మధ్యరంగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీరంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు నేడు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ నేతృత్వంలో అర్చక బృందం శశిధర్, నాగపనీంద్ర, రాజసింహ శర్మల ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హోమాలను నిర్వహించి కలశాలను ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణ ఆధ్వర్యంలో



బ్రహ్మోత్సవాల ధ్వజా రోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవమూర్తులను శ్రీ రంగనాథ స్వామి ఆలయం నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించే పూలంగల్ల సర్కిల్ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. పులివెందులలో శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి,




ఈవో వెంకట రమణలు తెలిపారు.ఈ బ్రహ్మోత్సవాలలో ప్రధానంగా ఫిబ్రవరి 14వ తేదీన హనుమద్ వాహన సేవ,15వ తేదీన గరుడ వాహన సేవ,16వ తేదీన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం, 17వ తేదీన బ్రహ్మరథోత్సవ (తేరు) కార్యక్రమాలు ఉంటాయని వారు వెల్లడించారు. ఉత్సవాలకు సకల సౌకర్యాలు

**ఏర్పాటు చేసినట్లు తెలిపారు.**

బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ప్రతిరోజూ రాత్రి 8 గంటలకు పులివెందుల పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్లో ప్రతిరోజు నాటకాలు, డ్రామాలు, దేవతా మూర్తుల వేషధారణలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్, పాలకమండలి సభ్యులు దశరథ రామిరెడ్డి, కాంబోజి మల్లికార్జున ,మేడం దినేష్ కుమార్, పట్టాభి రామయ్య బత్తిన శంకర్, ఆలయ సిబ్బంది పురుషోత్తం ,విజయ్, రవి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### .సూర్యప్రభ -చంద్రప్రభ వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీరంగడు.

పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం సూర్యప్రభ వాహనంపై సాయంత్రం చంద్రప్రభ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీరంగనాథ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సూర్యప్రభ వాహనంపై పులివెందుల పురవీధుల్లో శ్రీ రంగనాథస్వామి ఊరేగింపు కొనసాగింది. సాయంత్రం చంద్రప్రభ వాహనంపై స్వామివారు పట్టణంలో విహరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## వైసీపీ నుండి 10 కుటుంబాలు టిడిపిలో చేరిక

### కండువాలు వేసి ఆహ్వానించిన మండల పరిశీలకుడు



వేంపల్లె : వేంపల్లెలోని క్రిష్టియన్ కాలనీకి చెందిన 10 కుటుంబాలు వైసీపీ నుండి టిడిపి పార్టీలో చేరారు. మంగళవారం స్థానిక రోడ్డు భవనాల శాఖ అతిథి గృహం ఆవరణంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వైసీపీ నుండి టిడిపి పార్టీలో క్రిష్టియన్ కాలనీకి చెందిన బాబు, రమేష్, సురేష్, గంగరాజు, విజయ్, రాజు, రమేష్, బాబు, ఆశోక్, సురేంద్ర అనే వారు చేరడం జరిగింది దీంతో వారందరికి టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టుతున్న పథకాలను చూసి వైసీపీ నుండి టిడిపిలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు టిడిపి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. కాబట్టి వైసీపీ నుండి టిడిపిలో చేరిన ప్రతి కార్యకర్త సైనికులుగా పార్టీ కోసం పని చేసి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి లోకీ చేరేందుకు వైసీపీ కార్యకర్తలు, నాయకులు వస్తున్నట్లు చెప్పారు. కార్యకర్తలకు ఉన్న సమస్యలను కూడ తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, రజనీకాంత్ రెడ్డి, మహమ్మద్, వేమ కుమార్, శివ, యుగంధర్, గంగాధర్ రెడ్డి, గోగుల మల్లికార్జున, వెంకటేష్, వీరబద్రతో పాటు పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## మండల కన్వీనర్ ఓబిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సభ్యతకు రాజీనామా



గార్లదిన్నె మండలం కన్వీనర్ ఓబిరెడ్డి

గార్లదిన్నె : గౌరవనీయులు కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున కార్గే గారికి ఏపీసీసీ అధ్యక్షులు శ్రీమతి షర్మిల రెడ్డి గారికి నమస్కారం నా పేరు ఓబిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మీ సీనియర్ నాయకుడు అనంతపురం జిల్లా సింగనమల నియోజవర్గం గార్లదిన్నె మండలం కన్వీనర్ ఓబిరెడ్డి నా వ్యక్తిగత కారణాల వల్ల కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్న నా రాజీనామా ని ఆమోదించాలని కోరుకుంటున్నా ఇట్లు మీ విధేయుడు

## నేడు శిరిడి సాయిబాబా ఆలయంలో పాలాభిషేకం -హెూమాలు

పులివెందుల : పులివెందల పట్టణ పరిధిలోని పార్నపల్లి రోడ్డు సమీపాన కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో నేడు మాఘ పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో స్వామివారికి 108 బిందెల పాలాభిషేకం మరియు సామూహిక హెూమాలు నిర్వహించబడునని ఆలయ నిర్వాహకులు శ్రీరామ సుబ్బయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మాఘ మాసంలో అత్యంత వైభవంగా సాంప్రదాయబద్ధంగా శిరిడి సాయినాధునికి క్షీరాభిషేకాలు వేదమంత్రోచ్చారణతో వేద పండితులచే హెూమాలు తదితర పూజా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకారాలు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని పులివెందల పట్టణ ప్రజలు స్వామివారి

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

## వ్యవసాయ మండల అధికారి జి నాగలక్ష్మి



పులివెందుల : పులివెందుల మండలంలోని పులిమెల్ల మరియు బొగ్గుడపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పులివెందుల జి నాగలక్ష్మి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పులివెందుల వారు రైతులతో ప్రతి ఒక్క రైతు వాళ్ళ భూమి పాస్బుక్ మరియు ఆధార్, మరియు వారి ఆధారకు లింక్ అయినా ఫోన్ తీసుకొని వారి యొక్క గ్రామానికి సంబంధించిన రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్(14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు ) తప్పకుండా చేయించుకోవాలని తెలియజేశారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవడం వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందే పథకాలు రాయితీలు పెట్టుబడి మరియు ఎరువుల రాయితీలు పంటల భీమా పంటలకు కనీస మద్దతు ధర పంటల రుణాలు వివిధ రకాల సేవలకు ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు. కావున ప్రతి ఒక్క రైతు తమ ఆధార్ కార్డు మొబైల్ నెంబరు తీసుకొని వారి యొక్క గ్రామ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు గ్రామ సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది.

# పులివెందుల ను అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ కుటుంబానిదే

## వైఎస్ఆర్సీపీ యూత్ నాయకులు వి. రామ్ లక్ష్మణ్ రెడ్డి



పులివెందుల : 14 సంవత్సరాలు సీఎం గా చేసిన చంద్రబాబు కూడా కుప్పం ను పులివెందుల తరహా లో అభివృద్ధి చేయలేకపోయారు చంద్రబాబు సీఎం గా ఉన్నప్పుడు పులివెందుల కు ఎన్ని కోట్లు అభివృద్ధి కి విడుదల చేశారో టిడిపి నేత బిటెక్ రవి చెప్పాలనీ వైఎస్ఆర్సీపీ యూత్ నాయకులు వి.రామ్ లక్ష్మణ్ రెడ్డి అన్నారు ఇప్పటికీ అధికారం లేకపోయినా మా నాయకులు జగన్ మోహన్ రెడ్డి అవినాష్ రెడ్డి చొరవతో ఎంపి ల నిధులతో ఆగిన పులివెందుల అభివృద్ధికి కృషి చేస్తున్నారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాడా నిధుల ద్వారా పులివెందుల ను అభివృద్ధి చేస్తుంటే చంద్రబాబు చూసి ఓర్వలేక ఇక్కడికి ప్రచారానికి వచ్చి ఇంత నిధులు పులివెందుల కు అవసరమా అని వెటకారం చేసిన ఘనతచంద్రబాబుదే పులివెందుల కు కొన్ని వేల కోట్లతో అభివృద్ధి చేసి చివరి 10 శాతం మిగిలిన పనులు చేయలేక పదే పదే ప్రస్తావిస్తూ రాజకీయంగా లబ్ది పొందుతారు పులివెందుల ప్రతిష్ట ను దెబ్బ తీసిన నీచ సంస్కృతి బిటెక్ రవి దే పులివెందుల లో మిగిలిన 5 శాతం యుజిడి పనులు వాటర్ గ్రిడ్ పనులు స్మశాన వాటిక పూర్తి చేయడానికి అవసరమైన నిధులు ఈ తొమ్మిది నెలల్లో ఎంత మేర నిధులు పులివెందులకు బిటెక్ రవి తెప్పించారో చెప్పాలి ఇక పులివెందుల అభివృద్ధి ఎవ్వరి హయం లో జరిగింది అనేది చిన్న పిల్లాడిని అడిగిన చెప్తారు అని , కవ్వింపు చర్యలు మానుకొని అభివృద్ధి కొనసాగించడం నేర్చుకోవాలని హితవు పలికారు.

# పిల్లలందరికీ నులి పురుగుల నివారణ మాత్రలు వేయాలి

## వివేకానంద పాఠశాలలో జాతీయ నులి పురుగుల దినోత్సవం కార్యక్రమం



సింహాద్రిపురం: జాతీయ నులి పురుగుల దినోత్సవం ను సింహాద్రిపురం లోని వివేకానంద పాఠశాల లో ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వందశాతం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు వయసు పిల్లలు వీరందరికీ అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ మాత్రలను భోజనం అనంతరం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీలలో కూలీలను పెంచాలి

## ఎంపీడీవో పరిశీలన




సింహాద్రిపురం : ఉపాధి హామీ పనులను కోవరం గుట్ట పల్లి లో పరిశీలించి ఎక్కువ మంది కూలీలను పనులలో పాల్గొనేలా చూడవలసినది గా ఫీల్డ్ అసిస్టెంట్ ను ఎంపీడీఓ ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ పనులకు సంబంధించి గ్రామ పంచాయతీలు తీర్మానలు చేసి ఉపాధిహామీ పనులు పెట్టాలన్నారు. ఉపాధిహామీ పనిదినాలు పెంచాలని, పని ప్రదేశాల్లో తాగునీరు, మెడికల్ కిట్లు, టెంట్లు ఏర్పాటు చేయాలని, చేసిన పనులకు వారంవారం వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామసభలో తీర్మానం చేసిన ఉపాధి హామీ పనులను ఎలాంటి అవినీతికి తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు

# శ్రీ వివేకానంద విద్యార్థి ప్రతిభ




సింహాద్రిపురం : రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో జూనియర్ లెవెల్ - 3 విభాగంలో తృతీయ స్థానం సాధించిన శ్రీ వివేకానంద విద్యార్థి విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో 09-02 -2025 ఆదివారం రోజున విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీ పరీక్షలలో శ్రీ వివేకానంద హై స్కూల్, సింహాద్రిపురం 4వ తరగతి విద్యార్థి ఏ. జితేంద్ర రాయల్, జూనియర్ లెవెల్ -3 విభాగంలో తృతీయ స్థానంలో నిలిచి,మొమెంటో, సర్టిఫికెట్ ను సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె. ఖాదర్ వలి, డైరెక్టర్ కె.జాఫర్, హెడ్ మిస్ట్రెస్ కె.షహనాజ్ బేగం మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

# అర్చకులు శ్రీరంగరాజన్ పై దాడి దుర్మార్గం

## జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్

వేంపల్లె . : చిలుకూరు లోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకు లు శ్రీ రంగరాజన్ పై జరిగిన దాడి దురదృష్ట కరమని జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఆలయంలో ఆధ్యా త్మిక సేవలు అందిస్తున్న రంగరాజన్ పై అల్లరి మూకల దాడి హేయమైన చర్య అన్నారు.దాడి సంఘటన తెలియ గానే తనను తీవ్రంగా కలచి వేసిం దని ఆవేదన వ్యక్తంచేశా రు.ఈ దాడి ఒక వ్యక్తి పై కాకుండా ధర్మ పరిరక్షణ పై జరిగిన దాడిగా పరిగణించాలని కోరారు.ఈ ఘటన వెనుక ఉన్న కారణాలను తెలు సుకుని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ దాడి హిందూ ఆలయా ల నిర్వహణ, పరిరక్షణ పై దాడిగా పరిగణించాలని చెప్పారు.ఈ సంఘటనను ప్రతి ఒక్క హిందువు ఖండించి, ఇలాం టివి పునరా వృతం కాకుండా చూడాలని దాసరి రవిశంకర్ హితవు పలికారు.

# కడప జిల్లా ఎస్పీని కలిసిన మహిళా పోలీసులు..



కడప : కడప జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఈజీ అశోక్ కుమార్ ను జిల్లా సచివాలయ మహిళా పోలీసుల అసోసియేషన్ మంగళవారం కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో కలిశారు, నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కడప జిల్లాలోని సచివాలయ మహిళా పోలీసులు గౌరవపూర్వకంగా కలిశారు, మహిళా పోలీసుల సంక్షేమానికి కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కే వసంత లక్ష్మి, జిల్లా ప్రెసిడెంట్, నాయకురాలు సరిత కుమారి, విద్యాదరి తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ బాలాజీ పీజీ కళాశాల ఎంబీఏ లో ప్రాంగణ నియమకాలు 18 మంది ఎంపిక

**స్థానిక రుద్రంపేటలో గల శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాలలో నేడు జరిగిన డీమార్ట్, హైదరాబాద్ అనే బహుళ జాతీయ కంపెనీ ఆధ్వర్యంలో ప్రాంగణ నియమాకాలు నిర్వహించబడినవి.**




అనంతపురం రూరల్, : ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సుబ్బారావు మాట్లాడుతూ " డి మార్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ ప్రాంగణ నియమాకాలకు 250 మంది విద్యార్థులు హాజరుకాగా ఆన్లైన్, మౌఖిక, రాత పరీక్షల అనంతరం 18 మంది అభ్యర్థులు ఎంపిక కాబడ్డారని, వారిని హైదరాబాదు కేంద్రంగా సంస్థ లో హెచ్ఆర్ మేనేజర్లు గా నియమిస్తారని వార్షిక వేతనం మూడు లక్షలు ఉంటుందని తెలియజేశారు" ఈ సందర్భంగా ప్రాంగణ నియామకాలకు హాజరైన విద్యార్థులను ఉద్దేశించి కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్ మాట్లాడుతూ "నేటి కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని, అన్ని రకాల నైపుణ్యాలు కలిగి ఉన్నప్పుడే సమాజంలో రాణించగలుగుతారని తెలియజేశారు" ఈ కార్యక్రమంలో సంస్థ హెచ్ఆర్ మేనేజర్ శ్రీనివాసన్, ప్రాంగణ నియమక అధికారి బాబా ఫక్రుద్దీన్ ,వహీదా ,విభాగాధిపతి సునీల్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

# ఆలూరు సాంబ శివారెడ్డి ని కలసిన సాకే శైలజనాథ్



గార్లదిన్నె : అనంతపురం వైఎస్సార్సీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి స్వగృహం నందు మాజీ మంత్రి వైఎస్సార్సీపీ నేత సాకే శైలజనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శైలజనాథ్ గత కొద్దిరోజుల క్రితం వైసీపీలోకి చేరిన సందర్భంగా



ఆలూరు సాంబశివారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వైసిపి పార్టీ పెట్టినప్పటి నుంచి నియోజకవర్గానికి ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రాతినిథ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. నియోజకవర్గంలోని రాజకీయాలపై చర్చించారు. కలిసికట్టుగా పని చేద్దామని, పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన సాంబశివారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా జర్నలిస్టులకు యాక్టివిస్టులకు శుభవార్త.

**-కొడిమి జర్నలిస్ట్ కాలనీలో 14న క్రికెట్ జట్టు ఎంపిక.**

**-సోషల్ మీడియాలో పనిచేస్తున్న యాక్టివిస్టులు, సీనియర్ జర్నలిస్టులు అందరూ పాల్గొనండి.**

**-మచ్చా రామలింగారెడ్డి**

**,రాష్ట్ర అధ్యక్షులు ఏపీడబ్ల్యూజేయు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్**




అనంతపురం : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తారీకు ఉదయం 10 గంటలకు అనంతపురం నగరం రూరల్ పరిధిలోని కొడిమి జర్నలిస్ట్ కాలనీ నందు సోషల్ మీడియా జర్నలిస్టులు యాక్టివిస్టులకు సోషల్ మీడియా సొంతంగా నడుపుతున్నటువంటి వారు సీనియర్ జర్నలిస్టులుఅందరి కోసం క్రికెట్ జట్టు ఎంపిక కార్యక్రమం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీడబ్ల్యూజేయు, రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు అనంతపురం జిల్లాలోని సోషల్ మీడియా జర్నలిస్టులు, యాక్టివిస్టులు సొంతంగా నడిపే వారికి క్రికెట్ జట్లను తయారు చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నిర్ణయించింది ఇందులో భాగంగానే కొడిమి జర్నలిస్ట్ కాలనీలో ఈ ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. జిల్లాలోని సోషల్ మీడియా జర్నలిస్టులు యాక్టివిస్టులు అందరినీ ఒక వేదిక మీదకి తేవాలన్నదే ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ లక్ష్యమని వారందరినీ ఆహ్వానిస్తున్నామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాలలో ఉన్న అన్ని సోషల్ మీడియా నడిపేటువంటివారు, సీనియర్ జర్నలిస్టులు అందరూ క్రికెట్ పట్ల ఆసక్తి ఉన్న వారందరూ ఈ ఎంపికలో పాల్గొనవచ్చునని మచ్చా తెలిపారు. ఇతర వివరాలకు కె.విజయరాజు జిల్లా కార్యదర్శి జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ కొడిమి జర్నలిస్ట్ కాలనీ అనంతపురం సెల్ ఫోన్ నెంబర్ 94900 62555 సంప్రదించవచ్చునని అన్నారు ఆసక్తి కలవారు ఈ నెల 13వ తారీకు సాయంత్రం 5 గంటలలోపు వారి పేర్లను నమోదు చేసుకోవాలని వారిని ఎంపికకు ఆహ్వానించడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏపీడబ్ల్యూజేయు,తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు



అనంతపురం : పోలీసులు విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను సరైన మార్గంలో ఉపయోగిం చకపోవడం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించారు. మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, గంజాయి వినియోగం వల్ల ఆరోగ్యానికి మరియు భవిష్యత్తుకు కలిగే నష్టాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, మరియు పోక్సో చట్టాల ప్రాముఖ్యతను తెలియజేశారు. అత్యవసర సేవల కోసం డయల్ 100/ 112 సేవలను వినియోగించే విధానాన్ని వివరించి, ఈ సదస్సుల ద్వారా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

# విద్యుదాఘాతంతో గుంతపల్లిలో, తల్లీ కుమారుడి మృతిపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి.

అమరావతి : విద్యుదాఘాతంతో కడప జిల్లా బి.కొండూరు మండలం గుంతపల్లిలో తల్లీ కుమారుడి మృతిపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి.పొలం పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ తో తల్లీ కుమారుడు గురమ్మ, జయసుబ్బారెడ్డి దుర్మరణం పాలవ్వడం బాధాకరమన్న మంత్రి సవిత.మృతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి బాధిత రైతు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం : మంత్రి సవిత.బాధిత కుటుంబానికి అండగా ఉంటాం.జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత.

# బాల్యమిత్రుల ఔదార్యం..

## - ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మిత్రుల కుటుంబాలకు సహాయం



- ఆత్మకూర్/ : చిన్ననాటి నుండి కలిసిమెలిసి చదువుకున్న బాలు మిత్రులు ఒకరు అనారోగ్యంతో మృతి ఇద్దరు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకొని ఆర్థిక సహాయం అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. మంగళవారం ఆత్మకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1999 -2000 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఇటీవల బిక్షపతి మృతి చెందాడు, ఇద్దరు బాల్యమిత్రులు సముద్రాల రోజా, మారేపల్లి బాబు ఆర్థిక ఇబ్బందులతో ఉన్న విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు చెయ్యి చెయ్యి కలిపి పదివేల చొప్పున ముగ్గురికి ఆర్థిక సాయం అందించారు. బాల్య మిత్రులు చిమ్మని దేవరాజ్, కాడ పోయిన రమేష్, ఆత్మకూర్ కిరణ్ చారి, బయ్య రామకృష్ణ, కంది నరేందర్ రెడ్డి, ఎదులాపురం కిరణ్, విలసాగరపు రాజకుమార్, ముంద్రాతి రాజేష్, ఎండి షరీఫ్, ఊపుల రాజేషులు కలిసి బాల్యమిత్రకు ఆర్థిక సాయం అందించి మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటామని భరోసా ఇచ్చారు.



# ఎన్నికల ప్రక్రియ పై అవగాహన సదస్సు

## - ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి



ఆత్మకూర్/ కదిలించేవార్త/ : త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ పరిశీలన ఎన్నికల ప్రక్రియ పై అధికారులకు అవగాహన కల్పించామని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో మండలంలోని 16 గ్రామ పంచాయితీలు సర్పంచులు వార్డ్ మెంబర్లకు ఎన్నికలు ప్రభుత్వం నిర్వహిస్తుంది. అందులో భాగంగా ముందస్తు ఎలాంటి తప్పులు దొరలకుండా అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకుకే ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. 16 గ్రామ పంచాయతీలను ఆరు క్లస్టర్లుగా విభజించి 8 మంది స్టేజి వన్ అధికారులు, 8 మంది సాయక అధికారులతో పాటు 16 మంది అధికారులకు స్టేజి 2 అధికారుల నియమించామన్నారు. వారందరికీ ఈరోజు నామినేషన్ స్వీకరణ, పరిశీలన, ఎన్నికల ప్రక్రియపై శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్ పాల్గొన్నారు. శిక్షణ నిర్వహకులు నరేందర్ రెడ్డి, రామన్న, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# అహుడ లేఅవుట్ల అభివృద్ధికి వేగంగా అడుగులు.

**-కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం...**



అనంతపురం : అనంతపురము, కోడూరు, ధర్మవరము లే అవుట్లపై సమీక్షించిన అహుడా



చైర్మన్,టి.సి.వరుణ్.అహుడ వీసి జాయింట్ కలెక్టర్,శివ నారాయణ శర్మ. అహుడ లే అవుట్ లలో ఫ్లాట్లు కొన్న ప్రతి ఒక్కరికి భద్రతతో పాటు మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆహ్లాద వాతావరణంలో మెరుగైన వసతులు కల్పించాలి.. చైర్మన్,టి.సి.వరుణ, విసి, జాయింట్ కలెక్టర్ శ్రీ శివ నారాయణ శర్మ,ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన లేఔట్ల అభివృద్ధికి వేగంగా అడుగులు... అహుడ కార్యాలయంలో చైర్మన్ టీ.సీ.వరుణ్ అధ్యక్షతన వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# ఆలూరు సాంబ శివారెడ్డి ని కలసిన, సాకే శైలజనాథ్.



అనంతపురం : అనంతపురం వైఎస్సార్సీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి స్వగృహం నందు మాజీ మంత్రి వైఎస్సార్సీపీ నేత సాకే శైలజనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు.శైలజనాథ్ గత కొద్దిరోజుల క్రితం వైసీపీలోకి చేరిన సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వైసిపి పార్టీ పెట్టినప్పటి నుంచి నియోజకవర్గానికి ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రాతినిథ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే.నియోజకవర్గంలోని రాజకీయాలపై చర్చించారు. కలిసికట్టుగా పని చేద్దామని, పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన సాంబశివారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటలో ఆర్ఎంపీలు,పీఎంపీలు తోడ్పడాలి డా ఈ బి దేవి.



కళ్యాణదుర్గం : కళ్యాణ్ దుర్గం డివిజనల్ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్నటువంటి ఆర్ఎంపీలు మరియు పిఎంపీ లకు వైద్య మరియు ఆరోగ్య శాఖ డివిజనల్ స్థాయిలో నిర్వహించిన సమావేశములో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎంపీలు మరియు పిఎంపీలు ప్రథమ చికిత్సలు మాత్రమే నిర్వహించాలని అలాకాకుండా పరిధి దాటి వైద్యం అందించి ప్రజలను అనారోగ్యానికి గురిచేసినట్లయితే ఆ యొక్క సెంటర్ ను సీజ్ చేయడం జరుగుతుందని,అంతేకాక మరింత అనారోగ్యానికి గురి చేసినట్లయితే పోలీస్ కేసులను కూడా పెట్టడం జరుగుతుందని, అలాగే ప్రతి ఆర్.ఎం.పి, పిఎంపీలు తప్పనిసరిగా ప్రథమ చికిత్స అర్హత పత్రాలను కలిగి ఉండాలని, పేరు ముందు భాగంలో డాక్టర్ గా రాసుకోకూడదని, ప్రథమ చికిత్సలు అనంతరం తమ దగ్గరకు వచ్చినటువంటి వ్యక్తులను మెరుగైన వైద్యం కోసం ఉన్నత ప్రభుత్వాసుపత్రులకు పంపాలనిఅలాగే ఆరోగ్య సూత్రాలపై అవగాహన కలిగించాలని అంతిమంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ యుగంధర్, డెమో త్యాగరాజు,ఆరోగ్య బోధనా అధికారి గంగాధర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది ప్రజలకు వైద్య సేవలు
# అందించడం బాధ్యతగా భావించాలి.
### -డాక్టర్ ఈ బి,దేవి,డి ఎం అండ్ హెచ్ ఓ,



అంతపురం : జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ వైద్య సిబ్బందికి కళ్యాణదుర్గలో డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశం కళ్యాణ్ దుర్గం లోని ఆర్డిటి సంస్థ కార్యాలయం సమావేశ భవనం నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి దేవి మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించడంతోపాటు సమయానికి ఎఫ్ ఆర్ ఎస్ నమోదు చేయాలని, అలాగే విధులలో ఉన్నప్పుడు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని ఆరోగ్య కార్యక్రమాల్లో మెరుగైన ప్రగతి నివేదికలు సాధించాలని, ముఖ్యంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, మాతా శిశు సంరక్షణ కార్యక్రమం,స్కూల హెల్త్ కార్యక్రమం, క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రాం, మొదలగు అన్ని కార్యక్రమాలు యందు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు,అలాగే ప్రోగ్రాం అధికారి, డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది తమ పరిధిలోనిగ్రామాల్లోప్రతి ఇంటిని సర్వే నిర్వహించి ఎలిజిబుల్ కపుల్స్ యొక్క జాబితాలను తయారు చేయాలని అలాగే గర్భం దాల్చిన ప్రతి స్త్రీని గుర్తించి వీలైనంత తొందరగా రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి, సుఖ ప్రసాదం జరగడానికి,తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడ్డానికి,తద్వారా మాతృ మరణాలు శిశు మరణాలు నివారించడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ కుమార్, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధనా అధికాకి గంగాధర్ తో పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, యం ఎల్ హెచ్ పి లు,ఏఎన్ఎమ్స్, పాల్గొన్నారు.



## కసాపురం,శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో,
### -హయగ్రీవ సరస్వతి హెూమంలో పాల్గొన్న,
### -రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా దంపతులు.

కసాపురం : శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ప్రథమ వార్షికోత్సవాలు పురస్కరించుకొని మంగళవారం రోజున, శ్రీ లక్ష్మి నారాయణ స్వామి వారి సన్నిధిలో రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్త మమత దంపతులులకు ప్రత్యేక పూజలు నిర్వహించి డిఆర్ఎం దంపతులు హయగ్రీవ సరస్వతి హెూమంలో పాల్గొనడం జరిగినది అనంతరం స్కూల్ పిల్లలకు వారి చదువులు వారి మంచి బంగారు భవిష్యత్తుకై ఆలయ అర్చకులు బీజాక్షరం వారి నాలకపైన రాయడం హైగ్రీవ మంత్రం మంత్రం ఉపదేశించడం జరిగినదిజరిగినది అనంతరం ఆలయ అర్చకులు నందకిషోర్ మాట్లాడుతూ ఈరోజు ఎంతో ప్రత్యేకమైనటువంటి రోజు స్వామివారి ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 3వ రోజు ఐగ్రీవ సరస్వతి హెూమాలతో పాటు ఉత్సవమూర్తులకు అభిషేకాలు ఆలయ ప్రాంగణంలోపల్లకి సేవలు పల్లకి సేవలు అత్యంత అత్యంత రమణీయంగా కనుల పండుగగా స్వామి అమ్మవార్ల దివ్య ఆశీస్సులతో కార్యక్రమాలు జరుగుతుండడం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఎవరైతే దర్శిస్తారో వారి జన్మ ధన్యం ఏ సమస్యలు ఉన్న ఆర్థిక మానసిక అధైలియా అరోగ్య విద్యా ఉద్యోగ పెళ్లి సంతానం సమస్యలన్నీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు ఆలయ కర్త పరశురాముడు మాట్లాడుతూ ఈరోజు స్వామివారి ప్రథమ వార్షికోత్సవ 3 వరోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముఖ్య ఆహ్వానితులుగా రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా మమత దంపతులు చేసే ఆలయ ప్రాంగణంలోని అన్ని ఉపాధ్యాయులు దర్శించి లక్ష్మీనారాయణ స్వామిని దర్శించడం హయగ్రీవ హెూమంలో పాల్గొనడం జరిగినది ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అలాగే పిల్లలకు ప్రత్యేకం చదువు జ్ఞాపకశక్తి వారి మానసిక ధైర్యం కొరకు బీజాక్షర మంత్రం అర్చకులు వ్రాయించడం జరిగినది 12 2 25 పెద్ద ఎత్తున లక్ష్మీనారాయణ స్వామి సుదర్శన హెూమం మధ్యాహ్నం 4 గంటలకు లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం గరుడ వాహనము పై స్వామి అమ్మవార్ల గ్రామ రథోత్సవం పెద్ద ఎత్తున మంగళ వాయిద్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో జరుగును గ్రామ ప్రజలు పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుచున్నాము కార్యక్రమంలో డి ఆర్ ఎం పిఏ మురళి రామ్ చరణ్ తేజ సౌమ్య నాగరాజు భవాని సరోజమ్మ విమల ఆలయ ట్రస్ట్ శంకర్ సంధ్య సుదర్శన్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.









## సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం,
## సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన సదస్సు.





అనంతపురం : కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో అనంతపురం ఎన్ ఐ సి డిపార్ట్మెంట్ వారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్ లో అధికారులు, ఉద్యోగులు మరియు విద్యార్థులకు ఎన్ ఐ సి డిపార్ట్మెంట్ అధికారి ఎమ్,రవి శంకర్ (డైరెక్టర్ ఐటీ ) సైబర్ నేరాల పై అవగాహన సదస్సును మంగళవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించారు.ఈ సదస్సులో రుణయాప్ లు, డిజిటల్ అరెస్టులు, ఆన్లైన్ లింకులు పంపి మోసం చేయడం పై అవగాహన కల్పించారు.ఈ సదస్సు కు జేఎన్టీయూ నుంచి ప్రూఫ్ . భారతి, హెచ్ ఓ డి,అఫ్ కంప్యూటర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్ఐసి, డెవలప్ చేసిన వెబ్సైట్ ను లాంచ్ చేశారు. అలాగే ఈ అవగాహన సదస్సుకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పి. గురుస్వామి శెట్టి ,విద్యార్థులు, నేషల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ ( ఎన్ఐసి) సిబ్బంది మరియు వివిధ శాఖల నుంచి ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎస్సార్ ప్రైమ్,స్కూల్ ను సీజ్ చేయాలి.



అనంతపురం : ఎస్సార్ ప్రైమ్,స్కూల్ ను సీజ్ చేయాలనీ,విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు.షిఫ్టింగ్ పర్మిషన్ లేకపోయినా కూడా సంవత్సరం తరబడి విద్యాసంస్థలు నడుపుతున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు.ఎస్సార్ స్కూల్ లోనే ఇంటర్ ప్రాక్టికల్స్ జరుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలు అరికట్టాలి.జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓకి వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘం నాయకులు.

# భార్యను క్రూరంగా హత్య చేసిన కేసులో ముద్దాయికి జీవిత ఖైదు.

### - 5 వేల రూపాయల జరిమానా.
### -అన్నమయ్య జిల్లా రాయచోటి 5 వ అదనపు జిల్లా జడ్జి తీర్పు.
### -గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం.



రాయచోటి : భార్యను క్రూరంగా హత్య చేసిన కేసులో ముద్దాయికి కోర్టు జీవిత ఖైదు విధించింది.అన్నమయ్య జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ పర్యవేక్షణలో అన్నమయ్య జిల్లా పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు. ముద్దాయి వివరములు. మీనుగ ధనంజయ వయసు 31 సం.లు, తండ్రి. లేట్ వెంకటరమణ బీ పాత పల్లి గ్రామం, నల్లగుట్టపల్లి, రామాపురం మండలం, అన్నమయ్య జిల్లా. మృతురాలి వివరాలు. మీనుగ పెద్దరెడ్డమ్మ , వయసు 26 సంవత్సరాలు, భర్త. ధనుంజయ పాతపల్లి గ్రామం, నల్లగుట్టపల్లి, రామాపురం మండలం, అన్నమయ్య జిల్లా.

### -కేసు వివరములు

### రామాపురం పోలీసు స్టేషన్

3 అండ్ 4 డీపీ,యాక్ట్27/02/2017 వ తేదీన 09.00 రాత్రి సమయంలో ఫిర్యాది అయిన ఉడుం భద్రయ్య తండ్రి, ఉడుం చిన్న వీరప్ప, కొత్తపల్లి, సంబేపల్లి మండలం అను అతను, తన మొదటి కుమార్తె అయిన మీనుగ పెద్ద రెడ్డమ్మను, మీనుగ ధనుంజయ కు ఇచ్చి వివాహం చేసినట్లు, వివాహ సమయంలో ఏడు తులాల బంగారం, లక్ష రూపాయలు డబ్బులు ఇచ్చినట్లు ఇంకా అదనపు కట్నం కొరకు నా కుమార్తెను మానసికంగా శారీరకంగా వేధిస్తున్నట్లు ఫిర్యాదు భార్య లక్ష్మీదేవి కువైట్లో పని చేస్తున్నట్లు వచ్చిన డబ్బులు నా కుమార్తె కొరకు పంపడం జరిగింది అలా సుమారు నాలుగు లక్షల వరకు ఇచ్చిన ఇంకా వేధిస్తూనే ఉన్నాడని చివరకు తన కుమార్తెను తన అల్లుడు మరియు అల్లుని తమ్ముళ్లు 26-27/02/2017 రాత్రి తల పైన కొట్టి హత్య చేసినట్లు 27/2/2017 వ తారీఖున 09 పీఎం, గంటలకు ఫిర్యాదు రాగా ఫిర్యాదు మేరకు అప్పటి రామాపురం ఎస్సై శ్రీ . కృష్ణమూర్తి గారు కేసు నమోదు చేశారు, అప్పటి పులివెందుల ఏఎస్పీ శ్రీ. కేకేఎన్.అన్బురాజన్ ఐపిఎస్ ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపి విచారణను పూర్తి చేసి ప్రిలిమినరీ ఛార్జ్ ఫైల్ చేయగా, తరువాత ఛార్జ్ సీటును అప్పటి పులివెందుల ఏఎస్పీ బి.కృష్ణారావు ఐపిఎస్ గారు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ పర్యవేక్షణలో, రాయచోటి డిఎస్పీ శ్రీ.యంఆర్. కృష్ణమోహన్ గారు, లక్కిరెడ్డిపల్లి.సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ. టీవీ. కొండారెడ్డి , మరియు రామాపురం యస్ఐ శ్రీ.పివి.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, పబ్లిక్ ప్రాసిక్యూటర్, శ్రీ.టి.జగన్ మోహన్ రెడ్డి వాదనలు వినిపించారు, కోర్టు కానిస్టేబుళ్ళు, పిసి-2689 సి.శివప్రసాద్, పిసి- 2832 ఏ.ఆదినారాయణ. సరైన సమయంలో సాక్షులను కోర్టుకు హాజరు పెట్టారు.కోర్టు వారు కేసు పూర్వోపరాలు విచారించిన పిమ్మట రాయచోటి 5వ అదనపు జిల్లా జడ్జి, శ్రీ .యస్. కృష్ణన్ కుట్టి ముద్దాయికి జీవిత ఖైదు ను మరియు 5 వేల రూపాయల జరిమానా విధించడమైనది.ముద్దాయికి శిక్ష పడడంలో కృషి చేసిన, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ని, రాయచోటి డిఎస్పీ, లక్కిరెడ్డిపల్లె సర్కిల్ ఇన్స్పెక్టర్, రామాపురం ఎస్ఐ, ఇరువురు కోర్ట్ కానిస్టేబుళ్లను, జిల్లా ఎస్పీ . వి.విద్యాసాగర్ నాయుడు అభినందించారు.మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని, జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ పేర్కొన్నారు.

# ఇది దళారుల ప్రభుత్వం

**రైతుల కష్టాలు మంత్రులకు కన్పించడం లేదా?**
**ఏ పంటకూ గిట్టుబాటు ధర లేని దయనీయం**
**ఒక్క సమీక్ష చేసే ఓపిక ప్రజాప్రతినిధులకు లేదా?**
**వ్యాపారులు, దళారులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం 9 నెలలు తిరక్కుండానే 1.26 లక్షల కోట్ల అప్పు మంగళవారం అప్పులవారంగా మార్చిన చంద్రబాబు చివరకు మందుబాబులనూ మోసం చేసిన ఘనుడు**
**ముడుపుల కోసమే 14 శాతం మార్జిన్ పెంపు**
**మద్యం వ్యాపారంలో మంత్రులు, ఎమ్మెల్యేలకు భాగస్వామ్యం ఊసరవెల్లి కూడా సిగ్గుపడేలా చంద్రబాబు తీరు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపాటు**



అనంతపురం, : ఆరుగాలం శ్రమించి పంటలు సాగు చేస్తే గిట్టుబాటు ధరలు అందక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం వ్యాపారులు, దళారులకు కొమ్ముకాస్తోందని మండిపడ్డారు. సోమవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగు చేసిన ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పందుతుంటే ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారన్నారు. ఒక్క సమీక్ష చేసే ఓపిక కూడా ప్రజాప్రతినిధులకు లేకపోవడం శోచనీయమని తెలిపారు. ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుని అధికారంలోకి వచ్చాక మాటలకే పరిమితం అవుతున్నారని విమర్శించారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు నిత్యం గత ప్రభుత్వం, వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్ల పంపిణీ మాత్రమే చేస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తే ఇప్పటికే ఈ ప్రభుత్వం 1.50 లక్షల పింఛన్లకు కోత పెట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తానని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. 9 నెలలు కూడా కాకుండానే ఏకంగా రూ.1.26 లక్షల కోట్లు అప్పు తెచ్చారన్నారు. ప్రతి మంగళవారం అప్పుల వారంగా మార్చిన ఘనత చంద్రబాబుదని విమర్శించారు. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు.. అప్పులు సృష్టిస్తూ అన్ని వర్గాలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

### పంటలకు గిట్టుబాటు ధర ఏదీ?

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగం కష్టాలను పట్టించుకోవడం లేదని అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్భాటంగా మద్దతు ధర ప్రకటించినా క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగడం లేదన్నారు. పంట అంతా దళారుల పాలవుతోందన్నారు. రైతులు శనగ విత్తనం వేసే సమయంలో క్వింటాల్ ధర రూ.7800 నుంచి రూ.8 వేలు ఉంటే ఈ రోజు రూ.5500కు పడిపోయిందన్నారు. ఇందులో కూడా రంగు మారిందని చెప్పి క్వింటాల్‌కు 10 నుంచి 15 కిలోలు ఉచితంగా ఇవ్వాలని అంటున్నారన్నారు. కందులు గత ఏడాది క్వింటాల్ రూ.9 వేల నుంచి రూ.10 వేలు పలికితే నేడు రూ.6300 నుంచి రూ.6400 ఉందన్నారు. కొర్రలు గత ఏడాది రూ.6 వేలు ఉంటే ఇప్పుడు రూ.2300 ఉందన్నారు. మొక్క జొన్న కూడా గత ఏడాది రూ.6 వేల నుంచి రూ.8 వేల వరకు ధర పలికితే నేడు రూ.2 వేలు మాత్రమే ఉందన్నారు. ఇక వేరుశనగ రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. 40 కేజీల బస్తా గత ఏడాది రూ.3600 నుంచి రూ.3800 ఉండేదని, కానీ నేడు రూ.2600కు పడిపోయిందన్నారు. పత్తి మద్దతు ధర రూ.7412 ఉంటే రూ.5500 కే అమ్ముకునే పరిస్థితి వచ్చిందన్నారు. మిరప (క్వాలిటీ) గత ఏడాది రూ.40 వేల నుంచి రూ.41,500 ఉంటే నేడు రూ.7 వేల నుంచి రూ.9 వేలు పలుకుతోందని చెప్పారు. సాధారణ మిరప గతంలో రూ.25 వేల నుంచి రూ.30 వేలు పలికితే నేడు కేవలం రూ.5500కు అమ్ముకుంటున్నారని అన్నారు. అరటి పంట పది రోజు క్రితం వరకు టన్ను రూ.30 వేలు ఉంటే నేడు రూ.23 వేలకు పలుకుతోందన్నారు. చీనీ రైతులు కూడా తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. 10 టన్నులకు 2.5 టన్నులు సూట్ రూపంలో వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ఇలా అన్ని పంటల పరిస్థితి దారుణంగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మరోవైపు భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయని.. హెచ్ఎల్సీ, హెచ్ఎన్ఎస్ఎస్ పరిసర ప్రాంతాల్లో మాత్రమే నీళ్లు ఉన్నాయన్నారు. అసలు భూగర్భ జలాలే ఇంకిపోతున్న తరుణంలో 9 గంటల ఉచిత విద్యుత్ వద్దే వద్దు అని రైతులు మొరపెట్టుకుంటున్నారని తెలిపారు. ఫర్టిలైజర్స్, ఎరువుల దోపిడీ జరుగుతున్నా విజిలెన్స్, వ్యవసాయశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు గ్రామాల్లోకి వెళ్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయన్నారు. మరోవైపు మార్కెట్ యార్డుల్లో కమీషన్ల దందా సాగుతోందని మండిపడ్డారు. ప్రైవేట్ మార్కెట్లతో పాటు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే మార్కెట్‌లు కూడా దళారుల చేతుల్లోకి వెళ్లిపోయాయన్నారు.

### క్షేత్రస్థాయిలో వైపల్యాలు కన్పించడం లేదా?

క్షేత్రస్థాయిలో రైతాంగం పడుతున్న కష్టాలు ఎమ్మెల్యేల నుంచి ముఖ్యమంత్రి వరకు కన్పించడం లేదా? అని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల్లో ఖర్చు చేశాం.. ఇప్పుడు సంపాదించుకుంటాం అనే రీతిలో ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కళ్లు తెరవాలని సూచించారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్య కూడా ఎదురవుతోందని.. ఇప్పటికే శింగనమల, నార్పల, పామిడి వంటి మండలాల్లో నీటి ఇక్కట్లు ప్రారంభం అయ్యాయని తెలిపారు. రైతు సమస్యలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రతి సోమవారం స్పందనలో ఇస్తున్న అర్జీలకు కూడా పరిష్కారం లభించడం లేదన్నారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఈఆర్వోలు నిర్లక్ష్యం వీడి పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.

### మందుబాబులనూ మోసం చేసిన చంద్రబాబు

అలవికాని హామీలతో అన్ని వర్గాలను మోసం చేసినట్టే మందుబాబును కూడా చంద్రబాబు మోసం చేశారని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు గానీ, మద్యం అమ్ముకునే వాళ్లకు మాత్రం కమీషన్లు పెంచుతున్నారని విమర్శించారు. ఇదే సమయంలో మద్యం ధరలను కూడా పెంచారన్నారు. ఎన్నికలకు ముందు బహిరంగ సభల్లో నాణ్యమైన మద్యం ఇస్తాను..బాగా తాగండి అని ప్రచారం చేసిన రాజకీయ నాయకుడు ఈ దేశంలో ఎవరైనా ఉన్నారా? అంటే అది చంద్రబాబు మాత్రమేనని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మద్యం వ్యాపారంలో మంత్రులు, ఎమ్మెల్యేల భాగస్వామ్యం ఉందన్నారు. అందుకే మార్జిన్ పెంచి దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి మద్యం ద్వారా ఏటా రూ.30 వేల కోట్ల ఆదాయం వస్తుందని.. 14 శాతం మార్జిన్ పెంచడం వెనుక ప్రభుత్వ అధినేత, వ్యాపారస్తులకు మధ్య అగ్రిమెంట్ జరిగిందన్నారు. మరోవైపు ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయన్నారు. ఏపీలో మార్జిన్ పెంచి ముడుపులు తీసుకోవడంతో పాటు కర్ణాటక నుంచి మద్యం తెచ్చి బెల్ట్‌షాపులకు తరలించి అక్రమార్జనకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబును చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుతో తలదించుకుంటుంది.. లేదంటే ఇన్ని రంగులు మార్చలేనని పారిపోతుంది అంటూ ఎద్దేవా చేశారు. సమావేశంలో వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లెల వేణు, జేసీఎస్ జిల్లా కన్వీనర్ శివారెడ్డి పాల్గొన్నారు.

# భర్త హత్య కేసులో భార్యతో కలిపి ముగ్గుర్ని అరెస్టు చేసిన అనంతపురం రూరల్ పోలీసులు.

### -అక్రమ సంబంధానికి అడ్డు తగులుతున్నాడనే కడతేర్చిన వైనం...ద్వి చక్ర వాహనం, 3 సెల్ ఫోన్లు స్వాధీనం.
### -అనంతపురం రూరల్ డీఎస్పీ ఆదేశాల మేరకు వివరాలు వెల్లడించిన అనంతపురం రూరల్ సి.ఐ



అనంతపురం : భర్త హత్య కేసులో భార్యతో కలిపి ముగ్గుర్ని అరెస్టు చేసిన అనంతపురం రూరల్ పోలీసులు.

### అరెస్టయిన నిందితులు.

నవాజ్ బేగ్, 25 సం., బంగారుపేట్, కోలార్, కర్నాటక రాష్ట్రం గౌస్ పీర్ ఏ గౌస్, 25 సం., కోలార్ టౌన్, కర్నాటక రాష్ట్రం దేవరకొండ సౌభాగ్య, 36 సం., మల్కాపురం గ్రామం, ధర్మవరం మండలం

### -హత్య కేసు నమోదు :

స్థానిక కియా,మోటార్స్ ఎదురుగా ఉన్న చింత తోపులో ధర్మవరం మండలం మాల్కాపురం గ్రామానికి చెందిన దేవరకొండ కాశప్ప ఏ కాశిను హత్యకు గురయినట్లు ఈనెల 2 వ తేదీ అనంతపురం రూరల్ పోలీసులు గుర్తించారు. హతుడి భార్య దేవరకొండ సౌభాగ్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని సి.ఐ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు

### -అసలు విషయాలు వెలుగులోకి...

దేవరకొండ కాశప్ప ఏ కాశి మరియు భార్య సౌభాగ్యలు స్థానిక కక్కలపల్లి టమోటా మండిలో కూలీలతో మేస్త్రీ పని చేయించి తిరిగి గ్రామానికి వెళ్ళే వారు. కాశప్ప 2 నెలల క్రితం తన పొలం అమ్మగా వచ్చిన డబ్బు తీసుకొని చీరల వ్యాపారం చేయడానికి హైదారాబాద్ కు వెళ్ళి అక్కడనే ఉండిపోయాడు. అతని భార్య సౌభాగ్య రోజు వచ్చి పనులు చేయించి వెళ్ళేది. ఈ క్రమంలో 2 నెలల క్రితం కర్ణాటక రాష్ట్రం, కోలార్ కు చెందిన నవాజ్ బేగ్, గౌస్ పీర్ లు సౌభాగ్య దగ్గర పనికి చేరారు. సౌభాగ్య మరియు నవాజ్ బేగ్ ల మధ్య అక్రమ సంబంధం ఏర్పడి టమోటా మండిలో మొత్తం తెలిసిపోయింది. అక్రమ సంబంధం విషయం సౌభాగ్య భర్తకు కూడా తెలిసి గొడవపడి మీ ఇద్దరినీ చంపుతామని కూడా కాశప్ప హెచ్చరించాడు. అక్రమ సంబంధం విషయం తన భర్తకు కూడా తెలిసిపోయిందని ...ఈ క్రమంలో భర్త అడ్డు తొలగించుకుంటే ప్రియుడితో హాయిగా ఉండొచ్చని సౌభాగ్య భావించింది. నవాజ్ తో చర్చించించింది. గౌస్ తో కలిసి భర్తను హత్య చేయాలని కోరింది. ఈనేపథ్యంలో ఈనెల ఒకటో తేదీ స్థానిక కియా మోటార్స్ ఎదురుగా ఉన్న చింత తోపులోకి కాశప్పను నవాజు మరియు గౌస్ లు నమ్మించి తీసుకెళ్లారు. ఫుల్లుగా మద్యం తాగించేసి ఖాళీ బీరు బాటిల్ మరియు బండరాయితో బాది హత్య చేశారు. ఎవరికి అనుమానం కలగకూడదని సౌభాగ్య పోలీసులకు తన భర్తను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారని ఈనెల మూడో తేదీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసు చేదింపు పనిలో నిమగ్నమైన సీఐ ఎన్ శేఖర్ కు పక్కా సమాచారం అందింది. అనంతపురం రూరల్ డిఎస్పి టీ వెంకటేష్ ఆదేశాల మేరకు సీఐ ఎన్ శేఖర్, ఎస్ఐ కె రాంబాబుల ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి స్థానిక ఆర్డీటీ స్టేడియం వద్ద ఉన్న ఈ ముగ్గురు నిందితులని అరెస్టు చేశారు.

## రాజకీయ పబ్బం కోసమే పరిటాల కుటుంబం పై ప్రకాష్ రెడ్డి తప్పుడు ఆరోపణలు



ఆత్మకూరు, : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ నాయకులు పై కేసులు, దాడులు జరగక వైసీపీ నాయకులు మన ఇంటికి రావడం తక్కువ చేశారు అని పార్టీ కార్యాకర్తలతో అనడం భావ్యమా ప్రకాష్ రెడ్డి అంటూ మండల టీడీపి కన్వీనర్ గంతి శ్రీనివాసులు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, గ్రామాలకు తారు రోడ్డు వేసి అభివృద్ధి అంటే ఏంటో చూపించి పరిటాల కుటుంబం ప్రజల మన్నలు పొందుతుంటే అది చూసి జీర్ణించుకోలేక వైసీపీ నాయకులచే గొడవలు సృష్టించి దాడులకు పాల్పడడం మంచిది కాదని పేర్కొన్నారు. వైసీపీ నాయకుల మధ్య విబేదాలు వచ్చి లేని గొడవలను పరిటాల కుటుంబం పై నిందలు వేయాలను కోవడం ఎంతవరకు సమంజసమో ఆలోచించుకోవాలన్నారు.సొంత పార్టీ కార్యకర్తలే నిన్ను వద్దు అని రాజీనామా చేస్తున్నారు అంటే నిన్ను ని కార్యకర్తలు ఎంత చీదారించుకుంటున్నారో అర్థం చేసుకోవాల్లన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాప్తాడు నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రతి గ్రామ చెరువులకు సాగునీరు అందించి రైతుల కళ్ళల్లో ఆనందం చూసిన కుటుంబం పరిటాల కుటుంబం అని గుర్తు పెట్టుకోమన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే గా నీవు ఉన్నప్పుడు రాప్తాడు నియోజకవర్గంలో కురుబలపై, వాల్మీకుల పై దాడులు చేసి వారిపై తప్పుడు కేసులు పెట్టించి ఎలాంటి క్రిమినల్ కేసులు లేకున్నా నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకొని రౌడీ షీట్ కూడా ఓపెన్ చేయించి ఇప్పుడు ని అధికారం కోల్పోయాక అదే పోలీస్ అధికారులను గేట్ వాచ్ మ్యాన్ గా పోలుస్తున్నావ్ అంటే పోలీస్ వ్యవస్థలపై నీకు ఉన్న అభిప్రాయం ఏంటో నీకె తెలియాలన్నారు. పోలీస్ అధికారులను వాచ్ మ్యాన్ గా పోల్చి పోలీస్ అధికారుల మనోభావాలు దెబ్బతినే విదంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడడం పోలీస్ అధికారులు సుమోటో గా ప్రకాష్ రెడ్డి పై కేసు నమోదు చేయాలనీ, పచ్చని గ్రామాల్లో గోడవలు సృష్టించకుండా ప్రకాష్ రెడ్డి ని జిల్లా నుంచి భాహిస్కరించాలని జిల్లా ఎస్పీ కీ విన్నవిస్తూన్నామన్నారు.

## ఎమ్మెల్యే దగ్గపాటి చొరవతో.. తీరిన విద్యార్థినుల దాహార్తి

ఎస్సీ ప్రీమెట్రిక్ హాస్టల్లో ఆర్.ఓ ప్లాంట్ కు మరమ్మతులు

గతంలో ఎమ్మెల్యే దృష్టికి తాగునీటి సమస్య

సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినిలు





అనంతపురం అర్బన్, : గత సంవత్సర కాలంగా తాగునీటి సమస్యతో విద్యార్థినులు పడుతున్న ఇబ్బందికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిష్కారం చూపించారు. నగరంలోని గిల్డాఫ్ సర్వీస్ పక్కనున్న ఎస్సీ ప్రీమెట్రిక్ బాలికల వసతిగృహంలో ఏడాది నుంచి ఆర్.ఓ ప్లాంట్ మరమ్మతులకు రావడంతో విద్యార్థినులకు నీటి కష్టాలు మొదలయ్యాయి. దీనిపై వారు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా.. అధికారులు పట్టించుకోలేదు. నిధుల లేమితో మరమ్మతులు చేయలేకపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. వసతి గృహాల్లో మరమ్మతు పనులు చేపట్టింది. ఈ పనులు వాటిని ప్రారంభించేందుకు గత నెలలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వసతి గృహానికి వెళ్లారు. ఈ సమయంలో విద్యార్థినిలు తాగునీటి కష్టాల గురించి ఎమ్మెల్యే దృష్టి తీసుకొచ్చారు. ఆర్ఓ ప్లాంట్ చెడిపోయిందని తాగేందుకు కొళాయి నీరు వాడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ఆర్.ఓ ప్లాంట్ మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులు రూ.40 వేలతో వసతిగృహంలోని తాగునీటి ఆర్వో ప్లాంట్ మరమ్మతులు చేయించారు. దీంతో విద్యార్థినుల తాగునీటి కష్టాలు తీరాయి. ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో ఈ సమస్య తీరిందంటూ విద్యార్థినిలు, వసతి గృహంలోని వార్డెన్లు కృతజ్ఞతలు తెలిపారు.

## సాయి అఖిల్ పై పోలీసులు చర్యలు తీసుకోవాలి

గ్యాస్ ఏజెన్సీ అధినేత్రి రేవతి ఆవేదన

– తన పరువుకు భంగం కలిగిస్తున్నాడు

– సోషల్ మీడియాలో దుష్ప్రచార పోస్టులతో.. బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు

– డీఎస్పీ రెడ్డి భారత్ గ్యాస్ ఏజెన్సీ అధినేత్రి రేవతి ఆవేదన




అనంతపురం, : శ్రీ సత్య సాయి జిల్లా, చెన్నై కొత్తపల్లి మండలం, చిన్న మొగలాయి పల్లికి చెందిన నరాల సాయి అఖిల్ బాబు తన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. తనను అప్రతిష్ట పాలు చేస్తున్నారని అనంతపురం డీఎస్పీ రెడ్డి గ్యాస్ ఏజెన్సీ అధినేత్రి రేవతి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద ఉన్న గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. సాయి అఖిల్ బాబు.. తన వ్యాపారంలో భాగస్వామిగా ఉంటూ లక్షల రూపాయలు మోసం చేశాడని ఆరోపించారు. తాను అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నప్పుడు తమ ఏజెన్సీలో బ్లాక్ మార్కెటింగ్ చేస్తూ, 300 సిలిండర్లను నరాల సాయి అఖిల్ బాబు అమ్ముకున్నాడని వాపోయారు. తన సంస్థలోని సిబ్బందిని మొత్తం తొలగించి, అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేశారని పేర్కొన్నారు. నరాల సాయి అఖిల్ బాబు గ్యాస్ సిలిండర్లు అమ్ముకున్న కారణంగా.. తాను 14 లక్షలు కంపెనీకి చెల్లించానని తెలిపారు. లేకుంటే ఇప్పటికే డిఎస్పి రెడ్డి గ్యాస్ ఏజెన్సీ మూతపడేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశానని, పోలీసులు తనకు న్యాయం చేశారని చెప్పారు. కానీ మళ్ళీ ఇప్పుడు నరాల సాయి అఖిల్ బాబు తనను డబ్బు డిమాండ్ చేస్తూ.. తన ఫోటోలను ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేస్తున్నారని ఆరోపించారు. తాను ఒంటరి మహిళననే కారణంతో నరాల సాయి అఖిల్ బాబు.. తనను టార్గెట్ చేసి వేధింపులకు గురి చేస్తున్నాడని వాపోయారు. తన పరువుకు భంగం కలిగిస్తున్న నరాల సాయి అఖిల్ బాబుపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. నరాల సాయి అఖిల్ బాబును న్యాయ పరంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని రేవతి పేర్కొన్నారు.

## కూటిమి వచ్చాకే పంచాయతీలకు నిధులు, సర్పంచిలకు గౌరవం వచ్చింది

మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

రాజీవ్ కాలనీ పంచాయతీలో

మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం

విద్యుత్ సమస్యలకు వెంటనే

పరిష్కారం చూపించాలని ఆదేశం

త్వరలోనే అర్హులైన అందరికీ

ఇళ్ల పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే హామీ

జగన్ రెడ్డి పంచాయతీ రాజ్ వ్యవస్థను

నిర్వీర్యం చేశారని ఆగ్రహం









అనంతపురం అర్బన్, : గత ఐదేళ్లలో జగన్ రెడ్డి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన రాజీవ్ కాలనీ పంచాయతీలోని ప్రియాంక నగర్, ముత్యాలమ్మ కాలనీ, నేతాజీ నగర్, మహదేవ నగర్ లలో పర్యటించారు. ఉదయం నుంచి స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా విద్యుత్ సమస్యలు, డ్రైనేజీ, ఇళ్ల పట్టాల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ స్తంభాలు వంగిపోవడం, ట్రాన్స్ఫార్మర్లు ఇళ్ల వద్దనే ఉన్నాయ్యారు. ఇలాంటి అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే వీటికి పరిష్కారం చూపించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాజీవ్ కాలనీ పంచాయతీలో చాలామంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే, గత వైసిపి ప్రభుత్వంలో ఒక ఇల్లు కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కనీసం డ్రైనేజీ వ్యవస్థను కూడా పట్టించుకోలేదని విమర్శలు చేశారు. రాష్ట్రంలో పంచాయతీలకు ఎక్కడ నిధులు ఇవ్వక అన్ని చోట్ల ఇదే పరిస్థితి నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 1450 కోట్ల రూపాయలు నిధులు పంచాయతీలకు ఇచ్చామన్నారు. దీనివల్ల పంచాయతీల్లో అభివృద్ధి కనిపిస్తోందని, సర్పంచిలకు గౌరవం వచ్చిందని అన్నారు. రాజీవ్ కాలనీలో ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ హరి, లింగమయ్య స్వామి, చౌదయ్య, శోభ, ధనమూర్తి, రామిజాభి, దాదాపీర్, సాధిక్ వలి, బిజెపి నాయకుడు వెంకటేష్,పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, పి ఎల్ ఎన్ మూర్తి, మహిళా నాయకురాలు చరిత, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి బోయ సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మనిరవి, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, మాజీ కార్పొరేటర్ పావురాల శేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు వన్నూరప్ప, గోపాల్ గౌడ్, వేలూరు మారుతి నాయుడు, ఈడిగ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం అక్రమ రవాణాల పై విజలెన్స్ అధికారుల మెరుపు దాడులు



అనంతపురం రూరల్, : అనంతపురము ప్రాంతీయ నిఘా, అమలు అధికారి అయిన శ్రీ . ప్రసాద్ వారి ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులతో కలసి విజిలెన్స్ అధికారులు అనంతపురము జిల్లలో రెండు వేరు వేరు ప్రదేశాలలో అక్రమంగా సేకరించి నిల్వ ఉంచిన 33.35 బియ్యమును జప్తు చేయడం జరిగినది. 1)అనంతపురము రూరల్ మండలం, ఆకుతోటపల్లి గ్రామం, ఆకుతోటపల్లి గ్రామంలోగల మందల పెద్దన్న యొక్క ఇంటి వెనుక ఖాళీ ప్రదేశములో అక్రమంగా నిల్వ ఉంచిన 20.05 (40 బస్తాలు) బియ్యమును జప్తు చేసి ,1955 నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకొను నిమిత్తం రెవెన్యూ అధికారి, తహశీల్దారు కార్యాలయం, అనంతపురము రూరల్ మండలంగారికి స్వాధీనపరచడం జరిగినది. తదుపరి నిందితుడు మందల పెద్దన్న బియ్యం యజమాని), ఆకుతోటపల్లి గ్రామము, అనంతపురము రూరల్ మండలం నివాసి పై ఇటికెలపల్లి పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయించడమైనది. 2)అనంతపురము నగరంలోని బిందెల కాలనీలోగల వి. గోవిందునకు చెందిన ఇంటి ప్రక్కన రేకుల షెడ్డులో అక్రమంగా నిల్వ ఉంచిన 13.30 (30 బస్తాలు) బియ్యమును జప్తు చేసి 1955 నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకొను నిమిత్తం రెవెన్యూ అధికారి, తహశీల్దారు కార్యాలయం, అనంతపురము మండలంగారికి స్వాధీనపరచడం జరిగినది. తదుపరి నిందితుడు సత్రశాల సుబ్రహ్మణ్యం బియ్యం యజమాని), ఆలమూరు గ్రామనివాసి పై అనంతపురము ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయించడమైనది.

**నిందితులు**

:- 1) మందల పెద్దన్న, తండ్రి:మందల నరసింహులు లేట్, ఆకుతోటపల్లి గ్రామము, అనంతపురము రూరల్ మండలంబీ 2) సత్రశాల సుబ్రహ్మణ్యం, తండ్రి సత్రశాల్ విశ్వనాథం, ఆలమూరు గ్రామం, అనంతపురము రూరల్ మండలం. తనిఖీ అధికారులు:

ఎస్.జమాల్ బాష యు.సద్గురుడుబీ : జె. వాసుప్రకాష్బీ డి.విజయలక్ష్మిబీ : శ్రీ యం. ఇంతియాజ్ అహమ్మద్ బి. రామకృష్ణ, తహశీల్దారు కార్యాలయం, అనంతపురము మండలం, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి రుణ మంజూరు పత్రాలు అందజేసిన హడ్కో ప్రతినిధులు



అమరావతి, : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హడ్కో) రుణం మంజూరు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన మంజూరు పత్రాలను ఏపీ సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబుకు హడ్కో ప్రతినిధులు అందజేశారు. మంగళవారం విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో కమిషనర్ కన్నబాబుకు హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్(లా) ఎస్.ఎం. శ్రీనివాస్, జాయింట్ జనరల్ మేనేజర్(ప్రాజెక్ట్స్) కె. విజయ్ కుమార్ అందజేశారు. నేటి నుంచి నాలుగు మాసాలలో ఈ లోన్ అగ్రిమెంట్ వ్యవహారాలను పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా కమిషనర్ కన్నబాబును హడ్కో ప్రతినిధులు కోరారు. అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్ల రుణాన్ని హడ్కో అందజేస్తున్న సంగతి తెలిసిందే. రాజధాని అమరావతి నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు గతంలో ముంబైలో నిర్వహించిన పాలకమండలి సమావేశంలో హడ్కో ఆమోదించిన విషయం విధితమే. కూటమి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనులు ఊపుందుకొన్నాయి. అయితే రాజధాని నిర్మాణానికి రుణం కోసం హడ్కోను ప్రభుత్వం సంప్రదించింది. ఆ క్రమంలో హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్టితో మంత్రి నారాయణ గతేడాది అక్టోబర్లో సమావేశమై చర్చించారు. హడ్కో నుంచి రుణం విడుదలకు ఏపీ ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు, నిధుల వినియోగం తీరు తెన్నులను మంత్రి నారాయణ హడ్కో సీఎండీకి సోదాహరణగా వివరించారు. అనంతరం రాజధాని నిర్మాణానికి నిధుల విడుదల చేయాలని ముంబైలో జరిగిన హడ్కో సమావేశంలో నిర్ణయించారు. దీంతో రుణాల మంజూరు పత్రాలను సీఆర్డీఏ కమిషనర్కు హడ్కో ప్రతినిధులు అందజేశారు.

కేటీఆర్తోపాటు ఆయన ఫ్యామిలీ దరఖాస్తు చేసుకుంటే..


అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చారు. ఏపీకి మూడు రాజధానులంటూ ఆయన అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. దీంతో రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఆందోళనకు దిగారు. నాటి నుంచి 2024 అసెంబ్లీ నాటి వరకు ఈ ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు ప్రతిపక్ష నేతగా ఇదే వైఎస్ జగన్ రాజధాని అమరావతికి అసెంబ్లీ సాక్షిగా మద్దతు ప్రకటించారు. కానీ అధికారంలోకి వచ్చి మాట మార్చి మడం తిప్పడంతో.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే ఓటర్లు కట్టబెట్టారు.

**సీఐడీ మాజీ డీజీ పీవీ సునీల్ కుమార్పై**

**విచారణలో కీలక పరిణామం**

ఇక చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం రాజధాని అమరావతితోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని సహాయ సహకారాలు కోరింది. దీంతో మళ్లీ ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతమైంది. మరోవైపు రాజధాని నిర్మాణానికి హడ్కో నుంచి రుణం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. ఆ ప్రయత్నాలు సైతం సఫలమైనాయి.

## సీఐడీ మాజీ డీజీ పీవీ సునీల్ కుమార్పై విచారణలో కీలక పరిణామం



అమరావతి, : సీఐడీ మాజీ డీజీ పీవీ సునీల్ కుమార్పై విచారణలో భాగంగా న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ స్టేట్మెంట్ను సీఐడీ అధికారులు రికార్డు చేశారు. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఆదేశాలతో సీఐడీ అధికారులు ఈ విచారణ ప్రారంభించారు. మంగళవారం సీఐడీ అధికారులు.. న్యాయవాది లక్ష్మీనారాయణను పిలిపించి.. ఈ ఆరోపణలపై విచారించారు. గతంలో సీఐడీ డీజీగా ఉన్న సమయంలో పీవీ సునీల్ కుమార్.. అరాచకాలకు పాల్పడ్డారని, అలాగే అనేక మందిని నిర్బంధించారని.. అంతేకాకుండా ఆయన సమక్షంలో వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారంటూ గతంలో కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు న్యాయవాది లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేశారు. దీనిపై ఆ సమయంలో హెూం శాఖ స్పందించి.. ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కానీ పోలీస్ శాఖ దీనిపై సరైన రీతిలో స్పందించలేదు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తన ఫిర్యాదు వ్యవహారం ఎంత వరకు వచ్చిందంటూ కేంద్ర హెూం శాఖకు మళ్లీ న్యాయవాది లక్ష్మీ నారాయణ లేఖ రాశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు డీజీపీ ఈ వ్యవహారంపై విచారణ ప్రారంభించారు. అందులోభాగంగా ఈ ఆరోపణలు చేసిన న్యాయవాది లక్ష్మీనారాయణను సీఐడీ అధికారులు విచారణకు పిలిపించారు. ఆ క్రమంలో ఆయన వద్దనున్న ఆధారాలన్నీ సీఐడీ అధికారులు తీసుకున్నారు. అలాగే టీడీపీ మీడియా సెల్ ఇన్ ఛార్జ్ దారపనేని నరేంద్ర, సీనియర్ జర్నలిస్ట్ కొల్లు అంకబాబుతోపాటు, టీడీపీకి చెందిన నేత ధరణికోట వెంకటేష్లను అరెస్ట్ చేసిన తీరుకు సంబంధించి తన వద్దనున్న సాక్ష్యాధారాలను సీఐడీ అధికారులకు ఈ సందర్భంగా ఆయన అందజేశారు. అర్థరాత్రి గోడలు దూకి మరి అరెస్టులు జరిగిన తీరును ఈ సందర్భంగా సీఐడీ అధికారులకు ఆయన వివరించారు.

**వీఐపీల భద్రత కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం**

ఇక ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా సీనియర్ జర్నలిస్ట్ అంకబాబు నివాసానికి వెళ్లి అరెస్ట్ చేశారని తెలిపారు. అర్థరాత్రి గుంటూరు సీఐడీ కార్యాలయంలో ఆయన్ని నిర్బంధించారని.. కనీసం ఆయన వయస్సును సైతం పోలీసులు పట్టించుకోకుండా వ్యవహరించారని సీఐడీ అధికారులకు న్యాయవాది లక్ష్మీనారాయణ చెప్పారు. ఇక ధరణికోట వెంకటేష్ వ్యవహారంలో సైతం పోలీసులు చాలా దారుణంగా వ్యవహరించారని తెలిపారు.

**అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్**

**పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటా విచారణకు అనుమతించిన సుప్రీంకోర్టు**

దారపనేని నరేంద్రను అరెస్ట్ చేసిన సమయంలో కూడా పోలీసులు ఇదే రీతిలో వ్యవహరించారని పేర్కొన్నారు. అంతేకాకుండా.. ఈ అరెస్ట్ల సమయంలో ఇంట్లోని వారిని సైతం తీవ్ర భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు. దీంతో న్యాయవాది లక్ష్మీనారాయణ వాంగ్మూలం ఆధారంగా.. ధరణికోట వెంకటేష్తోపాటు దారపనేని నరేంద్రను సీఐడీ పోలీసులు కార్యాలయానికి పిలుపించుకొన్నారు. వారి స్టేట్మెంట్ సైతం వారు రికార్డు చేస్తున్నారు. అలాగే సీనియర జర్నలిస్ట్ కొల్లు అంకబాబును సైతం సీఐడీ కార్యాలయానికి వచ్చిన స్టేట్మెంట్ ఇవ్వాలని సూచించినట్లు సమాచారం. మరోవైపు సీఐడీ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది.

## పేటీఎంలో భారీ లేఆఫ్స్, 6300 మంది ఉద్యోగులను ఇంటికి సాగనంపుతున్న 97 కమ్యూనికేషన్, ఆర్థిక మాంద్య భయాలే కారణం

పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపుల ద్వారా గణనీయమైన వ్యయ సామర్థ్యాలను సాధించాలనే కంపెనీ ప్రణాళికలపై సూచన చేశారు.నాల్గవ త్రైమాసికంలో కంపెనీ నికర నష్టం రూ. 550 కోట్లకు ప్రతిస్పందనగా ఈ వ్యూహాత్మక చర్య తీసుకోబడింది. తొలగింపుల యొక్క ప్రత్యేకతలు, ప్రభావితం చేయబడిన ఉద్యోగుల సంఖ్య, సమయంతో సహా, బహిర్గతం చేయనప్పటికీ, కంపెనీ యొక్క భవిష్యత్తు ప్రణాళికలు ఖర్చును ఆదా చేయడానికి, కోర్-బిజినెస్‌పై దృష్టి పెట్టడానికి దాని దృఢత్వాన్ని ప్రదర్శిస్తాయి.బిజినెస్ స్టాండర్డ్ నివేదిక ప్రకారం , -మాతృ సంస్థ %ాఅవ%97 కమ్యూనికేషన్ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 15-20 మందిని తొలగిస్తుంది. తొలగింపులు మొత్తం శ్రామిక శక్తి నుండి 5,000 నుండి 6,300 మంది ఉద్యోగులను తగ్గించగలవని నివేదిక పేర్కొంది. 23 సమయంలో కంపెనీకి దాదాపు 32,798 మంది సగటు ఉద్యోగులు పేరోల్‌లో ఉన్నారని పేర్కొంది. వీరిలో 29,503 మంది చురుకుగా నిమగ్నమై ఉన్నారు. ఈ ఉద్యోగుల సగటు జీతాలు రూ.7,87,000గా నమోదైందని నివేదిక మరింత హైలైట్ చేసింది.ఎయిర్ ఇండియా కొత్త సీఎఫ్ఓగా సంజయ్ శర్మ, అధికారికంగా ప్రకటించిన టాటా సన్స్, వచ్చే నెలలో రిటైర్మెంట్ అవుతున్న వినోద్ హేజ్మాదీ24లో ఉద్యోగుల వ్యయం రూ. 10,60,000కు పెరిగిందని, వ్యయం ఏడాది ప్రాతిపదికన 34% పెరిగి రూ.3,124 కోట్లకు చేరుకుందని నివేదిక పేర్కొంది. పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపులను అమలు చేయడం ద్వారా ఏటా రూ.400-500 కోట్లను ఆదా చేసేందుకు కంపెనీ ప్రణాళికను ప్రకటించారు. టెక్నాలజీ, మర్చంట్ సేల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాలలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఇటీవలి సంవత్సరాలలో ఉద్యోగుల ఖర్చులు పెరిగాయని తెలిపింది. ఈ నేపథ్యంలో %ఖుఖ్ఎ% భవిష్యత్తులో ఉద్యోగుల తొలగింపులను ప్రకటించి, నిర్ణయం వల్ల ప్రభావితమయ్యే ఉద్యోగుల సంఖ్యను తెలియజేస్తుందని భావిస్తున్నారు.

# 23 వేల స్థాయికి నిఫ్టీ




ముంబై, మే 24: రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లకు బ్రేక్ పడింది. ఎఫ్ఎంసీజీ, ఐటీ, హెల్త్‌కేర్ రంగ సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలు చివర్లో నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవడం సెంటిమెంట్‌ను నీరుగార్చింది. చమురు ధరలు నిలకడగా ఉండటంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు కుమ్మరించడంతో భారీ నష్టాలను నియంత్రించగలిగాయి.ఇంట్రాడేలో 200 పాయింట్లకు పైగా ర్యాలీ జరిపిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 7.65 పాయింట్లు కోల్పోయి 75,410.39 వద్ద ముగిసింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ తొలిసారిగా 23 వేల పాయింట్లను అధిగమించింది. ఒక దశలో 58.75 పాయింట్లు అందుకొని 23,026.40 రికార్డు స్థాయికి చేరుకున్న సూచీ చివరకు స్వల్పంగా 10.55 పాయింట్లు నష్టపోయి 22,957.10 వద్ద ముగిసింది.ఈవారంలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,404.45 పాయింట్లు లేదా 1.89 శాతం, ఎన్ఎస్ఈ నిఫ్టీ 455.10 పాయింట్లు లేదా 2 శాతం బలపడ్డాయి.దీంతో బీఎస్ఈలో లిస్టయిన కంపెనీల విలువ రూ.4,19,99,274.85 కోట్లు(5.05 ట్రిలియన్ డాలర్లు), ఎన్ఎస్ఈలో లిస్టయిన సంస్థల విలువ రూ.416 లక్షల కోట్లు(5.01 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది.టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ షేర్లు నష్టపోయాయి.మరోవైపు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, లార్సెన్ అండ్ టుబ్రో, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లకు మద్దతు లభించింది.అదానీ పోర్ట్స్ ఇన్‌విప్రో అవుట్‌గౌతమ్ అదానీ గ్రూపునకు చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకానమిక్ జోన్(ఏపీసెజ్)..బీఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్‌లోకి అడుగుపెట్టబోతున్నది. వచ్చే నెల 24 నుంచి దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన విప్రో స్థానాన్ని ఏపీసెజ్ భర్తీచేయనున్నది. అలాగే టాటా గ్రూపునకు చెందిన ట్రెంట్ లిమిటెడ్ సెన్సెక్స్ 50లోకి ప్రవేశించింది. ఈ ఇండెక్స్ నుంచి దివీస్ ల్యాబ్ వైదొలిగింది.

# సింగపూర్‌లో మళ్లీ కొవిడ్ వేవ్.. వారంలోనే 26వేల మందికి వైరస్!



సింగపూర్‌లో కొవిడ్-19 కొత్త వేవ్ కోరలు చాచింది. వారం రోజుల్లోనే 26 వేల మంది వైరస్ బారిన పడ్డారు. ఈ నెల 5 నుంచి 11వ తేదీ మధ్య 25,900 కొత్త కేసులు నమోదైనట్టు వైద్యారోగ్యమంత్రి కుంగ్ తెలిపారు. ప్రజలు మళ్లీ మాస్కులు ధరించాలని, కేపీ.2 వేరియంట్ వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దవాఖానలు పడకల సామర్థ్యాన్ని మెరు

## సాఫ్ట్‌వేర్‌లో ఏఐ నిపుణులకు ఫుల్ డిమాండ్..



రోజురోజుకు టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వేగంగా పెరుగుతున్నది. దీంతో సాఫ్ట్ వేర్ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు కూడా ఈ టెక్నాలజీని నేర్చుకోవాల్సిన పరిస్థితి వస్తోంది.గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా వంటి గ్లోబల్ టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీలు సైతం కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యం గల ఇంజినీర్లను తీసుకోవడానికే ఆసక్తి చూపుతున్నాయి. ఈ టెక్నాలజీలో ప్రావీణ్యం గల వారికి అధిక వేతనాలు చెల్లిస్తున్నాయి. సాధారణ ఇంజినీర్ల కంటే ఏఐ నిపుణులకు 50 శాతం అధిక వేతనం చెల్లిస్తున్నాయని ఐటీ ఉద్యోగుల వేతనాలను ఎప్పటికప్పుడు విశ్లేషించే ప్లాట్ ఫామ్ 'లెవెల్స్.ఎఫ్‌వైఐ' తాజాగా విడుదల చేసిన నివేదికలో తేలింది.గత నెలాఖరు నాటికి అమెరికాలో ఏఐ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల వేతనం సరాసరి మూడు లక్షల డాలర్లు. అంటే మన కరెన్సీలో రూ.2,49,31,650 అన్న మాట. సాధారణ ఇంజినీర్లతో పోలిస్తే ఏఐ ఇంజినీర్లు లక్ష డాలర్ల అధిక వేతనం అందుకుంటున్నారని ఈ నివేదిక వెల్లడించింది. రెండేండ్ల క్రితం అంటే 2022లో ఏఐ నిపుణులు, సాధారణ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల మధ్య వేతనంలో వ్యత్యాసం 30 శాతం ఉంటే, ఇప్పుడది 50 శాతానికి చేరుకున్నది.గుపరుచుకోవాలన్నారు.వచ్చే రెండు నుంచి నాలుగు వారాల్లో కొవిడ్ కేసులు గరిష్ఠస్థాయిలో పెరుగుతాయని, జూన్ మధ్య వరకు కేసులు అత్యధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏప్రిల్ చివరివారంలో 13,700 కేసులు నమోదైనట్టు వివరించారు.

## ఉక్రెయిన్ సరిహద్దులపై విరుచుకుపడుతున్న రష్యా



రష్యా క్షిపణి దాడిలో ధ్వంసమైన ప్రింటింగ్ సంస్థ

ఉక్రెయిన్ ఈశాన్యంలో ఉన్న ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. శుక్రవారం జరిగిన దాడుల్లో రైలు పట్టాలు, రైల్వే ఆస్తులు దెబ్బతిన్నాయి.దీంతో ఆ ప్రాంతంలోని చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రష్యా దాడుల్లో భవనాలు కూడా దెబ్బతిన్నట్లు చెప్పారు. ఈ నెల 10 నుంచి ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా విరుచుకుపడుతోంది. నాటి నుంచి 11 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.వచ్చే 60 రోజుల్లో అనాథలు, ఒంటరి పిల్లలను తప్పనిసరిగా అక్కడి నుంచి తరలించాలని ప్రాంతీయ గవర్నర్ ఒలెహ్ సినేహుబో వివరించారు. ఇదే సమయంలో ఉక్రెయిన్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రష్యా దళాలు దాడులు చేస్తున్నాయి. ఇవన్నీ ఒక వ్యూహం ప్రకారం సమన్వయంతో సాగుతున్నట్లు విశ్లేషిస్తున్నారు. రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంతో కుదేలైన ఉక్రెయిన్‌కు ఇది శరాఘాతంగా మారింది.ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న ఉక్రెయిన్ సైన్యానికి తాజాగా రైల్వే నెట్‌వర్క్ ధ్వంసంతో మరిన్ని కష్టాలు వచ్చిపడ్డాయి. రష్యా దాడులను ఎదుర్కోవడానికి అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు పశ్చిమ దేశాల నుంచి అందకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రష్యా భూభాగాన్ని లక్ష్యంగా చేసుకోగల దీర్ఘశ్రేణి అస్త్రాలను ఇవ్వడానికి ఆ దేశాలు ఇష్టపడటంలేదు. దీంతో ఉక్రెయిన్ సరిహద్దులపై పుతిన్ సేన విరుచుకుపడుతోంది. ఈ ఆయుధాల లోటే ఖర్కీవ్‌పై దాడులకు కారణమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. గురువారం రష్యా క్షిపణి ఒకటి ఒక ప్రింటింగ్ కంపెనీపై పడిందని, ఫలితంగా 50వేల పుస్తకాలు దగ్ధమయ్యాయని ఆయన చెప్పారు.

# జీసీసీ బాస్‌లకు గిరాకీ

**రూ.6 కోట్ల జీతమైనా ఇస్తాం**
**ముందుకొస్తున్న బహుళజాతి సంస్థలు**
**దేశంలో ఏఐ, ఎంఎల్, ఇతరత్రా టెక్నాలజీల్లో ప్రావీణ్యానికి పెద్దపీట**



విదేశాల్లోని భారతీయ అనుభవజ్ఞులనూ రప్పించేందుకు ముమ్మర ప్రయత్నాలు దేశంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) అధిపతులకు గిరాకీ భలేగా నడుస్తున్నది. ప్రధాన బహుళజాతి సంస్థలు.. తమ జీసీసీ సెంటర్లలో బాస్‌లుగా పనిచేసేవారికి భారీ ఎత్తున జీతాలిచ్చేందుకు సై అంటున్నాయి మరి. ఏటా ఏకంగా రూ.3 కోట్ల నుంచి 6 కోట్లదాకైనా ఇచ్చేందుకు వెనుకాడటం లేదిప్పుడు. పరిశ్రమ వర్గాల వివరాల ప్రకారం జీసీసీల్లో అత్యున్నత స్థాయిల్లో పనిచేసేందుకు అనుభవమున్నవారు కరువయ్యారు. ఇక భారత్‌లో జీసీసీ కార్యకలాపాలకున్న డిమాండ్ ఏ స్థాయిలో ఉన్నదో తెలిసిందే. దీంతో టాప్ ప్లేస్‌కు ఎంతైనా వెచ్చించేందుకు యాజమాన్యాలు సిద్ధపడుతున్నాయి.గత రెండేండ్లుగా..గత రెండేండ్ల నుంచి దేశంలో చాలావరకు జీసీసీలు వ్యూహాత్మకంగా విస్తరణ బాట పడుతున్నాయి. అయితే సరైన నాయకత్వ లోపం వీటికి ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. ప్రస్తుత పోటీ మార్కెట్‌లో ఈ పరిణామం.. మొదటికే మోసం తెస్తుందేమోనన్న భయంతో టాలెంట్‌ను ఒడిసి పట్టుకునేందుకు జీతాలను క్రమేణా పెంచుతూపోతున్నాయి. చివరకు కొన్ని జీసీసీల్లో ఎండీలకు ఏటా రూ.8 కోట్లపైనే ఇస్తుండటం గమనార్హం. ఈ మేరకు ఉద్యోగుల అన్వేషణ సంస్థ ఫెనో చెప్తున్నది. కొన్ని సంస్థలైతే ఈ రంగంలో సీనియర్లకు పూర్తి స్వేచ్ఛనూ ఇస్తున్నాయన్నది. వారికి సకల సౌకర్యాలు కల్పిస్తూ నాయకత్వ లోపాలను అధిగమిస్తున్నాయని అంటున్నది. నాలుగేండ్ల క్రితం ప్రముఖ జీసీసీల్లో ఏటా రూ.4 కోట్ల వేతనం తీసుకున్న ఉద్యోగులు.. ఇప్పుడు రూ.8 కోట్ల వేతనం తీసుకుంటున్నారని, బ్యాంకింగ్, ఆర్థిక రంగాలతో ముడిపడి ఉన్న జీసీసీల్లో ఉద్యోగులు 20వేలకుపైగానే ఉన్నారని, వీటి యాజమాన్యాలు తమ జీసీసీ బాస్‌లకు రూ.8 కోట్లకుపైగా వార్షిక వేతనం ఇస్తున్నాయని ఇండస్ట్రీ వర్గాలూ పేర్కొంటున్నాయి.దేశంలోని భారీ జీసీసీల్లో 16-18 శాతం యాజమాన్యాలు తమ జీసీసీ అధిపతులకు ఏటా రూ.3 నుంచి 6 కోట్ల జీతాన్నైనా ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. రెండేండ్ల కిందటిదాకా ఇందులో 10 శాతం కన్నా తక్కువే వేతనాలుగా వచ్చేవి.గత 3-4 ఏండ్లలో కొన్ని ప్రధాన జీసీసీల్లో వేతన ప్యాకేజీలైతే రెట్టింపై రూ.8.5 కోట్లకు పెరిగాయి.కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), ఇతరత్రా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల్లో నైపుణ్యం ఉన్నవారిని వరిస్తున్న అధిక వేతనాలు.ప్రతిభావంతులు, నైపు ణ్యం కలిగిన అనుభవజ్ఞుల కొరత దృష్ట్యా విదేశాల్లో ఉన్న భారతీయులకూ దేశంలో పెరుగుతున్న ఆఫర్లుదేశంలోని జీసీసీల్లో 16 లక్షల మంది ఉద్యోగులుంటే.. దాదాపు 75 కంపెనీల్లోనే 11 లక్షల మంది పనిచేస్తున్నారు.వచ్చే రెండేండ్లకుపైగా కాలంలో దేశంలోని దాదాపు 1,800 జీసీసీలు సుమారు 5వేల ఉన్నతస్థాయి ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.అమెజాన్, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అగ్రశ్రేణి సంస్థలు ఏఐలో నైపుణ్యం ఉన్నవారికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయి.ప్రతిభ కలిగిన ఉద్యోగుల వేతనాల పెంపుపైనే దృష్టి సారిస్తున్న ప్రధాన జీసీసీలు.అమెరికా, ఐరోపా దేశాల్లో పనిచేస్తున్న భారతీయ నిపుణులను అధిక వేతనం ఇచ్చిమరీ స్వదేశానికి తీసుకొస్తున్న జీసీసీ యాజమాన్యాలు.ఏఐ, ఎంఎల్ విభాగాల్లో మారుతున్న టెక్నాలజీ నైపుణ్యాలకు అనుగుణంగా ప్రతిభావంతులు, అనుభవజ్ఞుల అవసరం ఉంటున్నది. వారిని ఎలాగైనా అందిపుచ్చుకోవడమే ఇప్పుడు దేశీయ జీసీసీల అత్యంత ప్రాధాన్యతాంశం. అందుకే పెద్ద మొత్తాల్లో జీతాలనిచ్చేందుకూ వెనుకాడటం లేదు. చివరకు విదేశాల్లో ఉన్న భారతీయ నిపుణులనూ ఇక్కడకు రప్పిస్తున్నాయి.మీనాక్షి థాకర్, ట్రాన్సెర్చ్ ఇండియా భాగస్వామిభారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లలో సీనియర్ ఉద్యోగుల జీతాలు పెరుగుతున్నాయి. జీసీసీల విస్తరణ దృష్ట్యా నైపుణ్యం కలిగినవారికి డిమాండ్ ఏర్పడింది. కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ వంటి అంశాల్లో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను అధిగమించేందుకు అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల అన్వేషణ ఇప్పుడు పెద్ద ఎత్తున జరుగుతున్నది.

## జీవిత కాలం పెన్షన్ కోసం ఎల్ఐసీ 'సరళ్ పెన్షన్'.. ఇవీ డిటైల్స్..!

ఇప్పుడు రోజురోజుకు పెరిగిపోతున్న ఖర్చులు.. కుటుంబ అవసరాలు ప్రతి ఒక్కరినీ ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రత్యేకించి రిటైర్మెంట్ దగ్గర్లో ఉన్న వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంటుంది. ఒకేసారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వచ్చినా.. తర్వాత ప్రతి నెలా కుటుంబ ఖర్చులు ఎలా అన్న విషయమై మదన పడుతున్నారు. ఇటువంటి వారిని ఇన్వెస్ట్‌మెంట్ వైపు ప్రోత్సహించి నెలవారీగా ఆదాయం అందించే పలు పథకాలు పాపులర్ అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ బీమా సంస్థ.. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ).. కొత్త పెన్షన్ స్కీం 'సరళ్ పెన్షన్' తీసుకొచ్చింది. పాలసీదారుడు ఒకేసారి ఎక్కువ మొత్తం ప్రీమియం చెల్లింపుతో పెన్షన్ పొందొచ్చు. ఈ పాలసీలో రెండు ఆప్షన్లు ఉన్నాయి.ఎల్ఐసీ సరళ్ పెన్షన్ కింద పాలసీదారుడు జీవితాంతం పెన్షన్ పొందడం ఒక ఆప్షన్ అయితే, పాలసీదారు మరణించిన తర్వాత 100 శాతం రిటర్న్‌తో ఉమ్మడి జీవిత వార్షికాదాయం పొందే ఆప్షన్. తొలి ఆప్షన్ ప్రకారం పాలసీదారు జీవించి ఉన్నంత వరకూ యాన్యుటీ చెల్లింపులు వాయిదాల వారీగా చెల్లిస్తారు. వ్యక్తి మరణిస్తే యాన్యుటీ చెల్లింపులు నిలిచిపోయి.. నామినీకి 100 శాతం మొత్తం చెల్లిస్తుంది ఎల్ఐసీ. రెండో ఆప్షన్ ప్రకారం పాలసీదారు, ఆ వ్యక్తి జీవిత భాగస్వామి జీవించి ఉన్నంత కాలం యాన్యుటీ బ్యాలెన్స్ చెల్లిస్తారు. జాయింట్ లైఫ్ యాన్యుటీ మాత్రం జీవిత భాగస్వామితో మాత్రమే తీసుకోవాలి.ఇక ఎల్ఐసీ సరళ్ పెన్షన్ పాలసీ కొనుగోలుకు40 ఏండ్లు కనీస వయస్సు, 80 ఏండ్లు గరిష్ట వయస్సుగా నిర్ణయించింది. ఈ బీమా పథకం కింద చెల్లించే యాన్యుటీని నెలవారీ, త్రైమాసికం, వార్షిక ప్రాతిపదికన చెల్లించేలా ఆప్షన్ ఎంచుకోవచ్చు. పాలసీ ప్రారంభ సమయంలోనే ఎల్ఐసీ తన పాలసీ డాక్యుమెంట్‌తోపాటు యాన్యుటీ రేట్ల హామీ ఇస్తుంది. తదనుగుణంగా పాలసీదారుకు జీవిత కాలం అంతా యాన్యుటీ వాయిదాలు చెల్లిస్తుంది. ఉదాహరణకు 60 ఏండ్ల వయస్సు గల వ్యక్తి రూ.10 లక్షల పెట్టుబడితో వార్షిక యాన్యుటీ ఆప్షన్ ఎంచుకుంటే ఏటా రూ.58,950 యాన్యుటీ వస్తుంది. ఈ స్కీం పూర్తి వివరాలను ఎల్ఐసీ అధికారిక వెబ్ సైట్ ద్వారా గానీ, స్థానిక ఎల్ఐసీ ఆఫీస్ ద్వారా గానీ పొందొచ్చు.

## జనరేటివ్ ఐటీ ఎఫెక్ట్ తో లేఆఫ్స్ ఇన్ఫీ సీఈఓ ఏమన్నారంటే




టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం రోజురోజుకు పెరుగుతున్న వేళ ప్రముఖ సాఫ్ట్ వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్ కీలక వ్యాఖ్యలు చేశారు.జనరేటివ్ ఏఐ వల్ల తమ సంస్థలో ఉద్యోగాలు తగ్గించబోమని ఓ ఆంగ్ల టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తేల్చి చెప్పారు. ఆర్థిక మాంద్యానికి తోడు జనరేటివ్ ఏఐ ప్రభావంతో టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీల్లో లేఆఫ్స్ భయంతో ఐటీ రంగ ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది.తమ వంటి పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలకు జనరేటివ్ ఏఐ వంటి టెక్నాలజీ కలిసి వస్తుందని సలీల్ పరేఖ్ చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరిస్తున్న నేపథ్యంలో ఉద్యోగులను తొలగిస్తున్నారా? అన్న ప్రశ్నపై ఆయన స్పందిస్తూ.. తాము అలా చేయడం లేదన్నారు. సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీలో ఇతర కంపెనీలు ఆ పని చేస్తున్నాయని, ఆ విధానం సరి కాదని తాము స్పష్టంగా చెప్పాం అని అన్నారు.

## ఎన్నికల్లో వేసే సిరా గుర్తు ఎందుకు అంత తొందరగా పోదు అసలు బ్లూ ఇంక్ వెనుక ఉన్న హిస్టరీ ఏంటి?



ఎన్నికలు అంటే గుర్తొచ్చేది సిరా గుర్తు! చూపుడు వేలిపై వేసే ఈ సిరా గుర్తు మనం ఓటు వేశామో లేదో చెబుతుంది.. అలాగే దొంగ ఓట్లు పడకుండా అడ్డుకుంటుంది. చేతి వేలిపై వేసిన బ్లూ ఇంక్ తొందరగా చెరిగిపోదు కాబట్టి ఎన్నికల అధికారులు దశాబ్దాలుగా దీన్ని ఓటింగ్‌లో వినియోగిస్తున్నారు. మరి ఇంత ప్రత్యేకమైన ఇంక్ ఎవరికైనా అందుబాటులో ఉంటుందా? దీని మరక అంత తొందరగా పోదు? దీన్ని ఎవరు తయారు చేస్తారు? అసలు ఈ చెరిగిపోని సిరా వెనుక ఉన్న కథ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### ఈ బ్లూ ఇంక్‌ను ఎప్పుడు తీసుకొచ్చారు?

దేశంలో తొలిసారి ఎన్నికలు నిర్వహించిన సమయంలో ఎన్నికల సంఘం చాలా సమస్యలు ఎదుర్కొంది. వాటిలో ముఖ్యమైనది దొంగ ఓట్లు. ఒకసారి ఓటు వేసిన వాళ్లు మళ్లీ మళ్లీ వస్తుండటంతో వావటిని ఎలా అడ్డుకోవాలో తెలియక ఎన్నికల అధికారులు తలలు పట్టుకున్నారు. ఆ తర్వాత సుదీర్ఘ మేధో మథనం తర్వాత చేతి వేలిపై చెరిగిపోని సిరా గుర్తు వేయాలనే ఆలోచన వచ్చింది. అదే బ్లూ ఇంక్ పద్ధతి. దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకు తీసుకొచ్చిన ఈ బ్లూ ఇంక్ పద్ధతిని దశాబ్దాలుగా ఎలక్షన్ కమిషన్ అమలు చేస్తున్నది.1962 ఎన్నికల్లో తొలిసారిగా ఈ చెరగని సిరాను ఉపయోగించారు. సుకుమార్ సేన్ కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారిగా ఉన్నప్పుడు దీన్ని తీసుకొచ్చారు. అప్పట్నుంచి ప్రతి ఎన్నికల్లోనూ ఈ సిరాను వాడుతున్నారు. 2019 ఎన్నికల సమయంలో రూ.33 కోట్ల ఖర్చుతో 26 లక్షల వయల్స్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఉపయోగించింది. అయితే ఈసారి 26.55 లక్షల వయల్స్‌ను ఆర్డర్ చేసింది. దీనికోసం రూ.55 కోట్ల వరకు ఖర్చు చేసింది. ఎన్నికల సంఘం ఆర్డర్ చేసిన వయల్స్ ఒక్కో దాంట్లో 10 మిల్లీ లీటర్ల సిరా ఉంటుంది. ఒక్క సీసాతో దాదాపు 700 మంది ఓటర్ల వేళ్లపై సిరా గుర్తు వేయవచ్చు.

### ఎవరు తయారు చేస్తారు?

ఓటు వేసిన వారి చూపుడు వేలిపై రాసే ఈ స్పెషల్ ఇంక్‌ను భారత ఎన్నికల సంఘం మాత్రమే తయారు చేయిస్తుంది. మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ అనే సంస్థ ఒక్కటే ఈ ఇండెలబుల్ ఇంక్‌ను తయారు చేస్తుంది. దీని తయారీ ఫార్ములా చాలా రహస్యంగా ఉంచుతారు. ఎంపీవీఎల్ డైరెక్టర్లకు కూడా ఈ ఫార్ములా తెలియదు. కేవలం సంస్థలో పనిచేసే ఇద్దరు కెమిస్ట్‌లకు మాత్రమే ఈ ఇంక్ తయారీ విధానం తెలుసు. రిటైర్మెంట్ లేదా అనుకోని కారణాలు ఏర్పడినప్పుడు మాత్రమే.. నమ్మకస్తులైన తర్వాతి ఉద్యోగులకు ఈ ఫార్ములాను బదిలీ చేస్తారు.

### సిరా గుర్తు తొందరగా ఎందుకు చెరిగిపోదు!

ఈ సిరా తయారీకి సిల్వర్ నైట్రేట్ రసాయనాన్ని ఉపయోగిస్తారు. సిల్వర్ నైట్రేట్ ఈ సిరాను ప్రకృతిలో ఫొటోసెన్సిటివ్‌గా చేస్తుంది. దీని కారణంగా సూర్యరశ్మి తాకినప్పుడు ఈ సిరా ముదురు రంగులోకి మాత్రమే మారుతుంది. ఈ సిరా వేలిపై పూసినప్పుడు గోధుమ రంగులో ఉంటుంది. ఆ తర్వాత కొంత సమయానికి ముదురు ఊదా రంగులోకి.. ఆపై నల్లగా మారుతుంది. కాగా, ఈ సిరాలో వాడే సిల్వర్ నైట్రేట్.. మన శరీరంలోని ఉప్పుతో కలిసినప్పుడు అది సిల్వర్ క్లోరైడ్‌గా తయారవుతుంది. ఇది చర్మానికి అతుక్కుని ఉంటుంది. నీరు లేదా ఇతర రసాయనాల ద్వారా తొలగించలేకుండా తయారవుతుంది. చర్మ కణాలు పాతబడి.. మృతకణాలు ఒక్కొక్కటిగా రాలిపోయినప్పుడు మాత్రమే ఈ సిరా గుర్తు క్రమంగా అదృశ్యమవుతుంది.

### 25 దేశాలకు మన దగ్గరి నుంచే !

ఎన్నికల్లో ఉపయోగించే ఈ సిరాను కేవలం భారత్‌లో మాత్రమే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలు కూడా వాడుతున్నాయి. కెనడా, ఘనా, నైజీరియా, మంగోలియా, మలేసియా, నేపాల్, దక్షిణాఫ్రికా సహా 25కి పైగా దేశాలు మన సిరాను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని ఎంపీవీఎల్ కంపెనీ ఎండీ ఇర్ఫాన్ వెల్లడించారు.

## ఈపీఎఫ్ సొమ్మును ఎలా పొందాలి.. ఉద్యోగం వీడినవారు ఏం చేయాలి




ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) అనేది ఓ ప్రభుత్వ పథకం. రిటైర్మెంట్ తర్వాత వేతన జీవులకు సామాజిక భద్రత కల్పించడం కోసం ఉద్దేశించినది. ఉద్యోగాలు మారుతున్నప్పుడు.. ప్రస్తుత సంస్థ నుంచి కొత్త సంస్థకు మన ఈపీఎఫ్‌ను బదిలీ కూడా చేసుకోవచ్చు. అయితే ఉద్యోగం వీడిన తర్వాత మీ ఈపీఎఫ్‌ను విత్‌డ్రా చేసుకోవాలనుకుంటే తప్పక రెండు నెలలు వేచి ఉండాల్సిందే. కాగా, నిబంధనల ప్రకారం ఈ సమయంలో నెల రోజులపాటు నిరుద్యోగులుగా ఉంటే వారి ఈపీఎఫ్ సొమ్ములో 75 శాతం, రెండు నెలలు ఉద్యోగం దొరక్కపోతే మిగతా ఆ 25 శాతం సొమ్మునూ ఉపసంహరించుకోవచ్చు. ఇక ఈపీఎఫ్ విత్‌డ్రాయల్స్.. మీ ఉద్యోగ కాలం, ఇతరత్రా ఆదాయ వనరుల ఆధారంగా వర్తించే పన్నులకు లోబడి ఉంటాయి.ఐదేండ్లు కాకముందే మీ పీఎఫ్ ఖాతా నుంచి సొమ్మును తీసుకోవాలనుకుంటే పన్నులు వర్తిస్తాయి. అలా కాకుండా ఫామ్ 31 ద్వారా మీ పాత సంస్థ నుంచి కొత్త సంస్థలోకి ఈపీఎఫ్ ఖాతాను బదిలీ చేసుకుంటే కొంత కాలం తర్వాత సీనియారిటీ పెరిగి పన్నుల నుంచి తప్పించుకోవచ్చు. మీ ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలతో మీ యూనివర్సల్ అకౌంట్ నెంబర్ (యూఏఎన్)ను జత చేసుకుంటే ఆన్‌లైన్ విత్‌డ్రాయల్స్ సులభతరంగా ఉంటాయి.ఆన్‌లైన్‌లో మీ ఈపీఎఫ్ ఉపసంహరణ ఇలా..తొలుత యూఏఎన్, పాస్‌వర్డ్‌ను ఉపయోగించి మీ యూఏఎన్ మెంబర్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వండి.'ఆన్‌లైన్ సర్వీసెస్' ట్యాబ్‌పై క్లిక్ చేసి, మీకు అవసరమైన ఈపీఎఫ్ అడ్వాన్స్ విత్‌డ్రాయల్ ఫామ్‌ను పొందడానికి డ్రాప్-డౌన్ మెనూ నుంచి 'క్లెయిమ్ (ఫామ్-31, 19, 10సీ, 10డీ)' ఎంచుకోండిస్క్రీన్‌పై మీ సభ్యత్వ వివరాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మీ బ్యాంక్ ఖాతా నెంబర్‌లోని చివరి 4 నెంబర్లను ఎంటర్ చేసి, 'వెరిఫై'పై క్లిక్ చేయండి. ఆపై మరింత ముందుకెళ్లేందుకు 'యెస్'పై క్లిక్ చేయండి.'ఆన్‌లైన్ క్లెయిమ్ కోసం ప్రొసీడ్' ఆప్షన్‌పై క్లిక్ చేయండి.కొద్దిమేరకే నిధుల్ని తీసుకోవాలనుకుంటే 'పీఎఫ్ అడ్వాన్స్ (ఫామ్ 31)'ను ఎంచుకోండి.ఓ కొత్త ఫామ్ తెరుచుకుంటుంది. అందులో మీ అవసరాన్ని తెలియజేయాలి.సర్టిఫికేషన్‌పై టిక్ చేసి, మీ దరఖాస్తును సమర్పించాలి.ఈ సందర్భంగా మీరు నింపిన ఈపీఎఫ్ క్లెయిమ్ ఫామ్‌లో వివరాలకు అనుగుణమైన ధ్రువపత్రాలను జత చేయాల్సి రావచ్చు.ఒక్కసారి మీ విత్‌డ్రాయల్ విజ్ఞప్తి ఆమోదం పొందితే, మీ ఈపీఎఫ్ ఖాతా నుంచి నగదు మీరు సూచించిన బ్యాంక్ ఖాతాలో 15-30 రోజుల్లో జమవుతుంది.ఈ మేరకు మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది.

## ఈసారి జీడీపీ 6.4 శాతమే.. భారత వృద్ధికి ఫిక్కీ కోతలు

### గతంలో 7 శాతంగా అంచనా




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత జీడీపీ వృద్ధిరేటు 6.4 శాతంగానే ఉండొచ్చని గురువారం దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ ఎకనామిక్ ఔట్‌లుక్ సర్వే అంచనా వేసింది. అంతకుముందు ఇది 7 శాతంగా ఉంటుందని పేర్కొనగా.. ఇప్పుడు అర శాతానికిపైగా కుదించడం గమనార్హం. ఇక 2023-24 దేశ జీడీపీ వృద్ధిరేటు 8.2 శాతం గా ఉన్నది. ఈ క్రమంలో తాజా అంచనా మరింతగా వృద్ధిపై అనుమానాల్ని రేకెత్తిస్తున్నది. గత నెల డిసెంబర్‌లో ప్రముఖ ఆర్థికవేత్తలు, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగ నిపుణుల నుంచి సేకరించిన స్పందనలు, అభిప్రాయాల ఆధారంగా ఈ సర్వేను ఫిక్కీ చేపట్టింది.

**ఒడిదొడుకులు**

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందన్న దానిపై నిపుణులు స్పందిస్తూ.. స్వల్ప కాలంలో ఎగుమతులు, విదేశీ పెట్టుబడులు మందగించవచ్చన్నారు. ఇక అధిక సుంకాలు, వీసా నిబంధనలు కూడా కొంత ఇబ్బందికరమేనన్నారు. రూపాయి మారకం విలువ స్థిరత్వాన్ని కోల్పోవచ్చని చెప్తున్నారు. ఇదిలావుంటే వ్యవసాయోత్పత్తి పెంపు, మెరుగైన గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, గిడ్డంగుల వ్యవస్థ బలోపేతం వంటివి ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించగలవని సూచించారు.


## అంచనాలకుమించి రాణించిన ఇన్ఫోసిస్

దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ విశ్లేషకుల అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక




సంవత్సరం మూడో త్రైమాసిక లాభంలో 11.46 శాతం వృద్ధి నమోదైందని పేర్కొంది. ఐటీ సేవలకు డిమాండ్ ఊపందుకోవడం, వార్షిక విక్రయాల అంచనా మూడోసారి పెంచడం సంస్థకు కలిసొచ్చింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.6806 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.6,106 కోట్ల లాభంతో పోలిస్తే రెండంకెల వృద్ధిని సాధించింది. అలాగే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 7.6 శాతం అధికమై రూ.41,764 కోట్లుగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆదాయంలో 4.5-5 శాతం వరకు పెరుగుదలవుండవచ్చునని గైడెన్స్‌లో పేర్కొంది. ఈ సందర్భంగా కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ..ఆర్థిక సేవలతోపాటు రిటైల్, కన్స్యూమర్ ప్రొడక్ట్స్ రంగంలో మార్పులు అధికంగా చోటు చేసుకుంటున్నాయని, దీంతో ఈ ఏడాది ఆదాయ వృద్ధిలో అంచనాను సవరించినట్లు చెప్పారు. కంపెనీ మొత్తం ఆదాయంలో బీఎఫ్ఎస్ఐ నుంచి మూడోవంతు సమకూరుతున్నదని, అత్యధికంగా సమకూరుతున్న అమెరికాలో 6.1 శాతం వృద్ధిని కనబరిచినట్లు చెప్పారు. గత త్రైమాసికంలో 5,591 మంది ఉద్యోగులు జతయ్యారు. దీంతో మొత్తం సిబ్బంది సంఖ్య 3,23,379కి చేరుకున్నారు. ప్రస్తుతేడాది 15 వేల మంది ఉద్యోగ నియామక ప్రక్రియ కొనసాగుతున్నదని, వీరితోపాటు 20 వేల మంది ఫ్రెషర్లను సైతం తీసుకోబోతున్నది.

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు
## సెన్సెక్స్ 318 పాయింట్లు జంప్



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 77,319.50 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,895.51 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 77,319.50 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 318.74 పాయింట్లు పెరిగి.. 77,042.82 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 98.60 పెరిగి.. 23,311.80 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 2669 షేర్లు లాభపడ్డాయి. మరో 1,132 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ పోర్ట్స్ ఉన్నాయి. ట్రెంట్, టాటా కన్స్యూమర్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హెసీఎల్ టెక్, విప్రో నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.4 శాతం పెరిగింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫార్మా మినహా మిగతా అన్ని రంగాల సూచీలు మెటల్, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ, ఆటో 0.5 నుంచి 2.5 శాతం పెరిగాయి.

## మూడో రోజూ లాభాలే 77 వేల మార్క్ దాటిన సెన్సెక్స్


అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగు నెలల కనిష్టానికి దిగిరావడంతో



పాటు మదుపర్లు కొనుగోళ్లపై దృష్టి పెట్టడంతో సూచీలు వరుస లాభాలను అందుకుంటున్నాయి. ఈ వారంలో తొలి రోజైన సోమవారం భారీ నష్టాలు చవిచూసిన స్టాక్ మార్కెట్లు మంగళవారం నుంచి లాభాల బాట పట్టాయి. ఈ రోజు (గురువారం) కూడా లాభాల్లోనే కదలాడాయి. ఇండెక్స్‌లో హెవీ వెయిట్ షేర్లు లాభపడుతుండడం సూచీలపై సానుకూల ప్రభావం చూపిస్తోంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో సాగుతున్నాయి బుధవారం ముగింపు (76, 724)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 600 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. 77, 319 వద్ద గరిష్టానికి చేరుకుంది. ఆ తర్వాత కొద్దిగా దిగి వచ్చినప్పటికీ లాభాల్లోనే కొనసాగింది. చివరకు 318 పాయింట్ల లాభంతో 77, 042 వద్ద రోజును ముగించింది. మళ్లీ 77 వేల మార్క్‌ను దాటింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే లాభాలతో రోజును ప్రారంభించింది. చివరకు 98 పాయింట్ల లాభంతో 23, 311 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఎల్ అండీ టీ టెక్నాలజీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్ఎఫ్‌సీఎల్, ఇండియన్ బ్యాంక్ షేర్లు లాభాలు అందుకున్నాయి. ఒరాకిల్ ఫిన్‌సెర్వ్, కల్యాణ్ జువెల్లర్, ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ షేర్లు నష్టాలను మూట్టగట్టుకున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 584 పాయింట్ల లాభం ఆర్జించింది. బ్యాంక్ నిఫ్టీ 527 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.55గా ఉంది.

# రిలయన్స్ లాభం 18,540 కోట్లు
# క్యూ3లో 7.4 శాతం పెరిగిన ప్రాఫిట్

దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఆశాజనక పనితీరు కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికపు నికర లాభంలో 7.4 శాతం వృద్ధి నమోదైనట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. రిటైల్ వ్యాపారంతోపాటు టెలికం విభాగం అంచనాలకుమించి రాణించడం వల్లనే లాభాల్లో ఈ మాత్రమైన వృద్ధిని సాధించింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.18,540 కోట్లు లేదా ప్రతిషేరుకు రూ.13.70 చొప్పున ఆదాయాన్ని ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.17,265 కోట్ల లాభం లేదా ప్రతిషేరుకు రూ.12.76తో పోలిస్తే సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2.27 లక్షల కోట్ల నుంచి రూ.2.43 లక్షల కోట్లకు ఎగబాకింది. రూ.3.5 లక్షల కోట్లకు చేరుకున్న రుణాలకోసం సంస్థ అధికంగా చెల్లింపులు జరపడం వల్లనే లాభాలు భారీగా పుంజుకోలేకపోయాయని కంపెనీ పేర్కొంది. సెప్టెంబర్ త్రైమాసికం నాటికి కంపెనీకి రుణాలు రూ.3.36 లక్షల కోట్లు, ఏడాది క్రితం ఇదే త్రైమాసికం నాటికి రూ.3.11 లక్షల కోట్లుగా ఉన్నాయి.




**జియో లాభంలో 24 శాతం వృద్ధి**

దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో మరోసారి భారీ లాభాలను ఆర్జించింది. గత త్రైమాసికపు లాభంలో 24 శాతం వృద్ధిని సాధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.6,231 కోట్లుగా ఉన్న స్టాండలోన్ నికర లాభం గత త్రైమాసికానికిగాను 24.24 శాతం ఎగబాకి రూ.6,477 కోట్లకు చేరుకున్నది. కంపెనీ ఆదాయం రూ.25,368 కోట్ల నుంచి రూ.29,307 కోట్లకు ఎగబాకింది. డాటా వినిమయం ఊపందుకోవడం, సరాసరిగా డాటాపై వచ్చే ఆదాయం పెరగడం వల్లనే ఇది సాధ్యమైందని పేర్కొంది. ప్రస్తుతం సంస్థకు 48.21 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. సరాసరి ఒక్కో కస్టమర్‌పై రూ.200 ఆదాయం సమకూరింది.

రిలయన్స్ రిటైల్ వెంచర్ లిమిటెడ్ నికర లాభం 10 శాతం వృద్ధితో రూ.3,458 కోట్లు ఆర్జించింది.

గత త్రైమాసికంలో కొత్తగా 779 స్టోర్లను ప్రారంభించింది. దీంతో మొత్తం రిటైల్ స్టోర్ల సంఖ్య 19,102కి చేరుకున్నాయి.

గత త్రైమాసికంలో రికార్డు స్థాయి ఎబిటా మార్జిన్లు ఆర్జించినట్లు, నికర లాభంలో కన్సాలిడేటెడ్ స్థాయికి చేరుకున్నది. డిజిటల్ సర్వీసులు, టెలికం సేవలకు కస్టమర్ల నుంచి విశేష స్పందన లావడం కలిసొచ్చింది.

# టైటాన్ బ్యాటరీతో రియల్‌మీ
# 14 సిరీస్ ఫోన్ల ఆవిష్కరణ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ 14 సిరీస్ ఫోన్లను ఆవిష్కరించింది. ఇందులో రియల్‌మీ 14 ప్రో 5జీ రియల్‌మీ 14 ప్రో ం 5జీ ఫోన్లు ఉన్నాయి. ఈ ఫోన్లు మూడు రంగుల ఆప్షన్లలో వస్తున్నాయి. గ్రే, కలర్ చేంజింగ్ పెరల్ వైట్ ఫినిష్ , బికనీర్ పర్పుల్ కలర్ ఆప్షన్లలో లభిస్తున్నాయి. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 3 చిప్‌సెట్, రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ 5జీ చిప్ సెట్ బ్యాటరీలతో వస్తున్నాయి. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ 50మెగా పిక్సెల్ ప్రైమరీ సోనీ ఐఎంఎక్స్896 సెన్సర్ కెమెరాతోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్, రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ 80వాట్ల పాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది.

**రియల్‌మీ14ప్రో 5జీ సిరీస్ ఫోన్ల ధరలు ఇలా**

రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ ం128జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.24,999, 8జీబీ ర్యామ్ ం256జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.26,999 పలుకుతుంది. ఈ ఫోన్ జైపూర్ పింక్, పెరల్ వైట్, గ్రే రంగుల్లో లభిస్తుంది. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ ం128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.29,999, 8జీబీ ర్యామ్ం256జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.31,999, 12జీబీ ర్యామ్ ం256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.34,999 లకు లభిస్తుంది. ఈ ఫోన్ బికనీర్ పర్పుల్, పెరల్ వైట్, గ్రే రంగుల్లో లభిస్తుంది. అర్హత గల బ్యాంకు కార్డులపై కొనుగోలు చేసిన వారికి రూ.4,000 వరకూ క్యాష్ బ్యాక్ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. ఈ నెల 23 నుంచి రియల్‌మీ 14 సిరీస్ ఫోన్ల ప్రీ బుకింగ్స్ ప్రారంభం అవుతాయి. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి ఫ్లిప్‌కార్ట్, రియల్‌మీ ఆన్‌లైన్ స్టోర్, ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.

**రియల్‌మీ14ప్రోం 5జీ స్పెషిఫికేషన్స్**

రియల్‌మీ14 ప్రోం ఫోన్ ఆండ్రాయిడ్ 15 బేస్డ్ రియల్‌మీ యూఐ 6.0 వర్షన్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తోపాటు 6.83-అంగుళాల 1.5కే(1,272ఐ2,800 పిక్సెల్స్) అమోలెడ్ డిస్ ప్లే, 3840 హెర్ట్జ్ పీఎండబ్ల్యూ డిమ్మింగ్, 1500నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ డిస్‌ప్లే కార్నింగ్ గ్లాస్ 7ఐ ప్రోటెక్షన్‌తో పని చేస్తుంది. స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్3 ప్రాసెసర్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 50- మెగా పిక్సెల్ 1/1.56-అంగుళాల సోనీ ఐఎంఎక్స్896 ప్రైమరీ సెన్సర్ కెమెరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్, 8- మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్896 ఆల్ట్రావైడ్ షూటర్, 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 సెన్సర్ పెరిస్కోప్ కెమెరా విత్ ఓఐఎస్ సపోర్ట్ విత్ అప్‌టూ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్, 6ఎక్స్ లాస్‌లెస్ జూమ్ ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. రియల్‌మీ14 ప్రోం ఫోన్ 5జీ, 4జీ ఎల్టీఈ, వై-ఫై 6, బ్లూటూత్ 5.2, జీపీఎస్, గ్లోనాస్, బైదూ, గెలీలియో, క్యూజడ్ఎస్ఎస్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. 80వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6,000 ఎంఏహెచ్ కెపాసిటీ గల టైటాన్ బ్యాటరీతో వస్తోందీ ఫోన్.

**రియల్‌మీ14ప్రో 5జీ స్పెషిఫికేషన్స్**

రియల్‌మీ14ప్రో 5జీ ఫోన్ 6.77-అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 4,500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ కోటింగ్ ప్రొటెక్షన్ ఉంటుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ 5జీ చిప్‌సెట్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 50- మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 882 రేర్ కెమెరా విత్ ఓఐఎస్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. డ్యూయల్ స్పీకర్స్ విత్ హై రెస్ సర్టిఫికేషన్ కలిగి ఉంటుంది. రియల్‌మీ14ప్రోం 5జీ ఫోన్‌లో మాదిరే కనెక్టివిటీ ఆప్షన్లు ఉంటాయి. సెక్యూరిటీ కోసం ఇన్‌డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుంది. 45వాట్ల చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ ఫోన్‌లు కోల్డ్ సెన్సిటివ్ కలర్ చేంజింగ్ టెక్నాలజీతో రూపుదిద్దుకున్నాయి. ఉష్ణోగ్రతల్లో మార్పులకు అనుగుణంగా పెరల్ వైట్ వేరియంట్ ఫోన్ రంగులు మారుతూ ఉంటుంది. 16 డిగ్రీల సెల్సియస్ వద్ద ఫోన్ కలర్ తిరిగి వస్తుంది.

# పన్నుల భారం తగ్గించాలి

### ఇక్రా బడ్జెట్ విన్నపం

వచ్చే కేంద్ర బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ) భారం తగ్గించక తప్పదని ప్రముఖ రేటింగ్ సంస్థ ఇక్రా స్పష్టం చేసింది. ఈ భారం తగ్గితే తప్ప వినియోగ వ్యయం పెరిగి జీడీపీ వృద్ధిరేటు పుంజుకునే అవకాశం లేదని పేర్కొంది. గత సెప్టెంబరు త్రైమాసికంలో జీడీపీ వృద్ధిరేటు రెండేళ్ల కనిష్ట స్థాయి 5.4 శాతానికి పడిపోయిన నేపథ్యంలో ఇక్రా ఈ హెచ్చరిక చేసింది. వచ్చే కేంద్ర బడ్జెట్‌లో మూలధన పెట్టుబడులు కూడా రూ.11 లక్షల కోట్ల స్థాయిలో ఉండాలని సూచించింది.

**రూ.1.4 లక్షల కోట్ల లోటు :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో కేటాయించిన రూ.11.11 లక్షల కోట్ల మూలధన పెట్టుబడుల్లో రూ.1.4 లక్షల కోట్లు లోటు ఏర్పడే అవకాశం ఉందని ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అది తి నాయర్ చెప్పారు. గత ఏడాది ఏప్రిల్-నవంబరు మధ్య కాలంలో మొత్తం మూలధన పెట్టుబడుల్లో 46 శాతం (రూ.5.13 లక్షల కోట్లు) మాత్రమే ఖర్చు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని వచ్చే ఆర్థిక సంవత్సరానికి రుణ సేకరణను నియంత్రిస్తూ మూలధన పెట్టుబడులు రూ.11 లక్షల కోట్ల స్థాయిలో ఉండేలా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చర్యలు తీసుకోవాలన్నారు. 4.5 శాతం ద్రవ్య లోటు సాధ్యమే : ఆదాయ వృద్ధిరేటును పరిగణనలోకి తీసుకుంటే వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) ద్రవ్యలోటును జీడీపీలో 4.5 శాతం వద్ద కట్టడి చేయడం పెద్ద కష్టమేమీ కాదని నాయర్ స్పష్టం చేశారు. అపుడు మూలధన పెట్టుబడుల కోసం రూ.11 లక్షల కోట్లు కేటాయించడం సాధ్యమవుతుందన్నారు.

**దిగుమతులు కట్టడి చేయాలి : ఈవై**

పడిపోతున్న రూపాయి మారకం రేటును నిలబెట్టేందుకు వచ్చే కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రముఖ అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ ఈవై సూచించింది. ఇందుకోసం దిగుమతులపై సుంకాలు పెంచాలని కోరింది. ఇలా చేయడం వల్ల డాలర్లకు గిరాకీ తగ్గి, రూపాయి మారకం రేటు కుదు టపడుతుందని తెలిపింది.

**పన్నుపోటు తగ్గించండి: క్రెడాయ్**




అందుబాటు ధరల (అఫర్డబుల్) గృహ ప్రాజెక్టులపై ఆదాయ పన్ను 15 శాతానికి కుదించాలని రియల్ ఎస్టేట్ రంగం కోరింది. అలాగే ఈ తరహా ప్రాజెక్టులు చేపట్టే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరింది. అలాగే అందుబాటు ధరల గృహ నిర్వచనాన్నీ ప్రస్తుతం రూ.45 లక్షల నుంచి మరింత పెంచాలని విజ్ఞప్తి చేసింది.

**టూ వీలర్లపై జీఎసటీ తగ్గించాలి : హీరో మోటోకార్ప్**

కనీసం 125 సీసీ వరకు సామర్థ్యం ఉన్న ద్విచక్ర వాహనాలపై జీఎస్ టీని 28నుంచి 18 స్థాయికి కుదించాలని హీరో మోటోకార్ప్ కోరింది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com